తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



విజయపురం, జూలై 8 ప్రభాతవార్త:

మండలంలోని ఇళ్ళత్తూరుకు చెందిన నిరోష(25) తన సొంత ఇంట్లోనే అనుమానాస్పద స్థితిలో మృతదేహం పడి ఉందని గ్రామస్తులు తెలిపారు. ఆమె మెడలో బంగారం బొందు చైన్ వేసుకుని ఉండిందని, ఆమె చనిపోయిన తరువాత బొందుచైన్ లేదని వారు తెలిపారు. మంగళవారం ఉదయం కంపెనీకి వెళ్లి తిరిగి రాత్రి 7 గంటలకు వచ్చిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సీఐ భాస్కర్, ఎస్ఐ వెంకట సుబ్బయ్య ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. హత్యకు గల కారణాలను సేకరిస్తున్నట్లు సీఐ తెలిపారు. ఇళ్ళత్తూరు కాలనీలో ఉన్న ఇంటిలో పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. భర్త ఆమెను వదిలేసి వెళ్లిపోవడంతో ఆమె ఒంటరిగా జీవిస్తున్నది. ఆమెకు ఒక కొడుకు, ఒక కూతురు. ఇద్దరు చిన్నారులు అనాథులుగా మిగిలి పోయారు. తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు రోధిస్తున్నారు. నిరోష మృతికి గల కారణాలు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవుని చెంత సేవలు పూర్వజన్మ సుకృతం

### టిటిడి ఎక్స్అఫిషియో సభ్యుడు కన్నబాబు

తిరుమల, జూలై 8 ప్రభాతవార్తప్రతినిధి:



కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత సేవలందించే భాగ్యం కలగడం పూర్వజన్మసుకృతమేనని టిటిడి ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడు, దేవాదాయ శాఖ కార్యదర్శి కె.కన్నబాబు తెలిపారు. ధర్మకర్తల మండలి ఎక్స్ ఎఫిషియో సభ్యునిగా నియమితులైన ఆయన బుధవారం ఉదయం రంగనాయకుల మండపంలో టిటిడి అదనపు ఈఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మామిడి రైతుల శాంతియుత నిరసన

### మామిడి కేజీకి రూ.17.47 ఇవ్వాలి

### - ధర ఇప్పించడంలో అధికారులు విఫలం




గాంధీ విగ్రహం ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న జిల్లా మామిడి రైతు సంఘ నాయకులు

చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:

ఈ సీజన్‌లో తోతాపురి మామిడికి కేంద్ర ప్రభుత్వం ప్రటించిన మద్దతుధర మేరకు కేజీకి రూ.17.47 నేరుగా మామిడి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చేయాలని మామిడి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మునీశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మామిడి రైతుకు గిట్టుబాటు ధర చెల్లించాలని డిమాండ్‌తో బుధవారం జిల్లా మామిడి రైతు సంఘం ఆధ్వర్యంలో చిత్తూరు పిసిఆర్ సర్కిల్ నుండి గాంధీ విగ్రహం ఆవరణ వరకు మామిడి రైతుల శాంతియుత ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మామిడి రైతుల సంఘం అధ్యక్షులు మునీశ్వరెడ్డి ఆధ్వర్యంలో మామిడి రైతు సంఘ నాయకులు గాంధీ విగ్రహానికి తమ బాధలు, కష్టాలను వినతిపత్రం రూపంలో అందించి తమను ఆదుకోవాలని కోరారు. జిల్లా మామిడి రైతుల సంఘ అధ్యక్షులు మునీశ్వ ర్‌రెడ్డి మాట్లాడుతూ మామిడి సీజన్ ప్రారంభం నుండి మామిడి రైతు కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళినా వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని, గత ఏడాది ప్రభుత్వం కేజీ తోతాపురికి రూ.12 ప్రకటించిందని, ఇందులో ప్రభుత్వం కేజీకి రూ.4 ప్రోత్సాహక ధరను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తే, ఫ్యాక్టరీలు కేజీకి చెల్లించాల్సిన రూ.8ను రైతులకు చెల్లించలేదని ఆరోపించారు. ఈ సీజన్‌లో పరిస్థితి మరింత దిగజారిందని ధ్వజమెత్తారు. ఈ సీజన్‌లో కలెక్టర్ తోతాపురి మామిడి కేజీకి రూ.7.50 చెల్లించాలని ఫ్యాక్టరీలను ఆదేశించినప్పటికీ జిల్లాలోని ఏ ఒక్క ఫ్యాక్టరీ మామిడికి ఈ మేరకు ధర చెల్లిచడం లేదని, ప్రకటించిన మేరకు ధర తీసి ఇవ్వడంలో అధికారులు విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు. ప్రధాన కార్యదర్శి బంగారు మురళీ మాట్లాడుతూ జిల్లాలోని గుజ్జు పరిశ్రమలు అన్ని రాజకీయ పార్టీల నాయకుల మద్దతుదారులదే అయినప్పటికీ ఒక్క ఫ్యాక్టరీ అమలు చేయడం లేదన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు హేమలత, ఉమాపతి నాయుడు, ముని రత్నంనా యుడు, నాయకులు మోహన్‌రెడ్డి, సందీప్, ఉమా పతిరెడ్డి, త్యాగరాజు లరెడ్డి, జయదేవయ్య, చెంగ ల్‌రాయ రెడ్డి, మామిడి రైతు సంఘ మాజీ అధ్యక్షులు జనార్ధన్, రాష్ట్ర నాయకులు రామానాయుడులు పాల్గొన్నారు.

## కరుణించని వరుణుడు

### -అదును కోసం అన్నదాతల ఎదురుచూపు



ఎండిన వరి పంట

శ్రీకాళహస్తి, జూలై 8 ప్రభాతవార్త:

ఎల్‌నినో ప్రభావం తిరుపతి జిల్లా రైతుల్ని భయభ్రాంతుల్ని చేస్తుంది. ఈ ఏడాది గతం కన్నా వేసవి ఎండలు భయభ్రాంతుల్ని చేస్తున్నాయి. కత్తెర కార్తె పోయినా ఎండలు తగ్గటం లేదు. కొత్త వాతావరణం చోటు చేసుకుంది. పగలు ఎండలు దడ పుట్టిస్తుండగా సాయంత్రం సెగలు, శరీరంలో మంటలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రాంతాల్లో సాధారణంగా ముందస్తు ఖరీఫ్ సీజన్ జూలై నుంచి ప్రారంభమౌతుంది. అడపా దడపా వర్షాలతో భూగర్భ జలాలు అడుగింట కుండా వ్యవసాయ సాగించే వారు. అయితే ఈ ఏడాది ఎన్‌నినో ప్రభావంతో చెరువులు ఎండిపోయాయి. ఉన్న కొద్దిపాటి నీరు ఆవీ రౌతుంది. చెరువులు బీటలు వారి దర్శనమిస్తున్నాయి. చెరువులు ఎండగా భూగర్భ జలాలు అడుగింటిపోయాయి. దాంతో వరుణిని కరుణపై ఆశపడి పంటలు వేసిన రైతులు ఏం చేయాలో దిక్కుతోచక తల్లడిల్లిపోతున్నారు. పంటలకు నీరులేదు. పశువులకు మంచినీరులేక పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

**ఈశాన్య రుతుపవనాలు వస్తే తప్ప వరుణుడు కరుణించడు:**

తూర్పు మండలాల్లో ఈశాన్య రుతుపవనాలతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయి. జిల్లాలోని తూర్పు మండలాల్లో అక్టోబర్‌నుంచి డిసెంబర్ వరకు సుమారు 1,000 మి.మీల వర్షపాతం నమోదు కావటం ఆనవాయితి. అయితే ఇటీవల సంవత్సరాల్లో రుతుపవనాల వర్షాలు కరువయ్యాయి. కేవలం బంగాళా ఖాతంలో అల్పపీడనలపై వర్షాలు కురవటం సాధారణమైంది. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది. రుతుపవనాల గమనం మారుతుంది. కాబట్టి ఈ ప్రాంతంలో బంగాళాఖాతంలో ఏర్పడే తుఫాన్లుపై వర్షం రాక ఆధారపడి ఉంటుందని రైతులు వాపోతున్నారు. ఇక స్వర్ణముఖి నదీ తీరాన గల సుమారు 100 గ్రామాల్లో నదిలో ఒక సారి నీరు పారితే తప్ప బావుల్లో ఊటరాదు. బావులు నిండవు. బోర్లలో భూగర్భజలాలు పెరగవు. దాంతో అన్నదాతలు ప్రతి ఏడాది 'స్వర్ణముఖి పారుతుందా? లేదా? అని ఎదురు చూస్తుంటారు. గత 25సంవత్సరాలుగా రుతుపవనాలతో వర్షాలు కురిసి నది పారటంలేదు. పైగా ఇసుకాసురులు ఇసుకను దోచేయటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. దాంతో భూగర్భ జలాలు అడుగింటిపోతున్నాయి. ఒకప్పుడు స్వర్ణముఖి నదీ తీరాన ఉన్న సన్నిధివీధి, దుర్గాంబ కొండ పరిసరాల్లో కేవలం 30అడుగుల లోతులోనే నీరు వచ్చేది. కానీ నేడు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. నదీ తీరాన కూడ సుమారు 100 నుంచి 150 అడుగుల లోతు వెళితే తప్ప నీరు లభ్యత లేదు. దాంతో వ్యవసాయం ఎత్తుభారంగా మారుతుంది. పట్టణంలో మంచినీటి సరఫరా తెలుగుగంగపై అధారపడి ఉంది. బోర్లలో నీరు సన్నగా వస్తుంది.

**వరుణుని కరుణ కోసం ఎదురు చూపు:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ముందస్తు ఖరీఫ్ సీజన్‌లో రైతులు వరి, వేరుశెనగ పంటలను వేయటం ఆనవాయితి. ఈ మేరకు పంటలు వేసుకున్న రైతులు వరుణుని కరుణ కోసం ఎదురు చూస్తున్నారు. అయితే రాష్ట్ర నలుమూలల్లో వర్షాలు కురుస్తుండటం ఇక్కడ ఎండలు దడపుట్టిస్తుండటంతో ఏం చేయాలో దిక్కుతోచక తల్లడిల్లుతున్నారు. ఈపరిస్థితిలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఇప్పటికే రాజకీయ పార్టీలుకోరుతున్నాయి.

## పనులను త్వరితగతిన పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్, తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ ఎస్.వెంకటేశ్వర్




కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

తిరుపతి కలెక్టరేట్, జూలై 8 ప్రభాతవార్త:.

తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ మరియు తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ స్మార్ట్ సిటీ అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుపతి స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జూమ్ కన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి స్మార్ట్ సిటీ లో భాగంగా తిరుపతి పట్టణంలో చేపట్టిన నిర్మాణాల పనుల పురోగతిపై సమీక్షి ంచి నిర్దేశించిన కాల పరిమితిలోపుల పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ సంబంధించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ తుడా వి సి మరియు జేసి ఆర్ గోవిందరావు, తిరుపతి ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు, ఇండిపెండెంట్ డైరెక్టర్లు ప్రొఫెసర్ రామచంద్ర, ప్రొఫెసర్ రమా శ్రీ, సీఈఓ మరియు ఎండి యు శారదా దేవి, స్మార్ట్ సిటీ జిఎం చంద్రమోళి, ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 14 లక్ష్య సాధనకు గడువు

### నేడు, రేపు సచివాలయంలో బిఎల్ఓలు

### 65 శాతం మ్యాపింగ్ విజయవంతం

### ఈఆర్ఓ (ఆర్‌డిఓ) రామ్మోహన్



చంద్రగిరి, జూలై 8 ప్రభాతవార్త:

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లక్ష్య సాధనకు జూలై 14 గడువు నిర్ధేశించినందున ప్రతి ఒక్కరూ అప్రమత్తతో వ్యవహరించి తమ ఓటును మ్యాపింగ్ చేసుకోవాలని ఈఆర్ఓ (ఆర్‌డిఓ) రామ్మోహన్ పిలుపునిచ్చారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం ఏఈఆర్ఓ (తహశీల్దార్) దుద్దెల అమరేశ్వరితో కలసి సర్ కార్యక్రమం పురోగతిపై ఆయన మీడియాకు వివరించారు. చంద్రగిరి నియోజకవర్గంలో 3.13 లక్షల ఓట్లు వున్నాయనీ, ఇందులో 1.97 లక్షలు (65 శాతం) మ్యాపింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరిగే ఇంటింటి ఓటరు ధృవీకరణ ప్రక్రియలో ఓటర్ల జాబితాలో పేర్లుతొలగింపు (మరణించిన వారి ఓట్లు), కొత్త ఓటర్ల నమోదు, తప్పుల సవరణకు సంబంధించి బూత్‌లెవెల్ అధికారులు ఇంటింటికి తిరిగి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, నకిలీ ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించడం సర్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. సర్ కార్యక్రమంపై ఇప్పటికే విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించడం, అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు నమోదుకు ఫారం-6, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్ళిన వారి పేర్లు తొలగించడానికి ఫారం-7, చిరునామా, వయస్సు, పేరు వంటి సవరణలకు ఫారం-8 ఉపయోగించుకోవాలన్నారు. సర్ మొదటి దశలో ఇంటింటి సర్వేలు, గణణపత్రాల పంపిణీ, సేకరణ, ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయడం వంటి ప్రక్రియలు జూలై 14 నాటికి పూర్తి చేసి ముసాయిదా జాబితా జూలై 21న విడుదల చేయడం జరుగుతుందన్నారు.

## ఫుడ్ కమిషన్ చైర్మన్ సుడిగాలి పర్యటన

### రికార్డ్స్ సరిగా లేవంటూ అసహనం



సత్యవేడు, జూలై 8 ప్రభాతవార్త:

తిరుపతి జిల్లా సత్యవేడు మండలంలో ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి పలు అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా పట్టణంలోని డిపో రోడ్డు, కోటమిట్ట, వీఆర్ కండ్రిగలోని అంగన్‌వాడీ కేంద్రాలను, బాలుర, బాలికల గురుకుల పాఠశాలలను పరిశీలించి అక్కడి పరిస్థితులను ఆరా తీశారు. రికార్డులు సక్రమంగా నిర్వహిం చట్లేదని గుర్తించిన ఆయన వారిపై అసహనం వ్యక్తం చేశారు. అనంతరం స్టాక్ చెక్ చేసిన ఆయన పెద్ద తేడాలు కనిపించకపోవడంతో రికార్డ్సు సక్రమంగా నిర్వహించుకోవాలని మదనంబేడు, బాలుర గురుకులాల్లో ప్రధానోపాధ్యాయులకు సూచించారు. గురుకుల పాఠశాల విద్యార్థులు మాత్రం వారి సమస్యలను లేఖల ద్వారా అందజేశారు. వాటిని చూసిన ఆయన ఆహారంలో అందించే పలు పదార్థాలను మార్పులు చేయాలని, అక్కడి సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అమరావతి ఛాంపియన్‌షిప్-2026 పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్




చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం నేషనల్ స్పోర్ట్స్‌డే పురస్కరించుకుని ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన 'అమరావతి ఛాంపియన్‌షిప్-2026' గోడ పత్రికను బుధవారం కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో ఈ పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడానికి ఈ అమరావతి ఛాంపియన్‌షిప్ క్రీడా పోటీలు ఒక గొప్ప వేదిక అన్నారు. జులై 15 నుండి ఆగస్టు 29వ తేదీ వరకు నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. అండర్-17, అండర్-23(బాలురు, బాలికలు) విభాగాల్లో మొత్తం 12 క్రీడాంశాల్లో ఈ పోటీలు జరుగుతాయన్నారు. అర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, బాస్కెట్‌బాల్, చెస్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్, యోగా పోటీలను ఈ క్రీడా పోటీల్లో నిర్వహిస్తారన్నారు. జిల్లాలోని యువత, క్రీడాకారులు ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఉదయభాస్కర్, ఫిజికల్ డైరెక్టర్ రవి, రెజ్లింగ్ కోచ్ రఫీక్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్‌లో వైద్య శాస్త్రాల్లో కృత్రిమ మేధ (ఏ.ఐ) పాత్రపై అవగాహన సదస్సు

### స్విమ్స్ డైరెక్టర్ డా. ఆర్.వి. కుమార్




తిరుపతి హెల్త్, జూలై 8, ప్రభాతవార్త

వైద్యసేవల రంగంలో మరింత ఉన్నతమైన నాణ్యతాప్రమాణాలు పెంపొందించేందుకు కృత్రిమ మేధ కీలకంగా మారుతోందని, శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ వెల్లడించారు. స్విమ్స్ శ్రీపద్మావతి ఆడిటోరియం నందు వైద్య శాస్త్రాల్లో కృత్రిమ మేధ పాత్రపై అవగాహన సదస్సు జూలై 8, 9వ తేదీలలో మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలిపారు. మొదటి రోజులో భాగంగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్, డీన్ డా. అలోక్ సచన్, రిజిస్ట్రార్ డా. అపర్ణ ఆర్ బిట్లా, శ్రీ పద్మావతి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఉమమహేశ్వర రావు, డా. వి.వి.రమేష్ చంద్ర, శివరామ కృష్ణ, డా. విశ్వేశ్వరరావు, గాయత్రి, డా. ప్రవీణ్ కుమార్ రెడ్డి, డా. కిరణ్మయిల సంయుక్తంగా జ్యోతిని వెలింగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ వైద్య విద్య, పరిశోధన, రోగుల చికిత్స, ఆసుపత్రి పరిపాలన తదితర రంగాల్లో కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ) వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించే లక్ష్యంతో రెండు రోజుల శాస్త్రీయ సదస్సులో భాగంగా వివిధ వైద్య విభాగాలకు చెందిన విభాగాధిపతులు అధ్యాపకులు, నిపుణులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా కృత్రిమ మేధ వైద్యరంగంలో కలిగిస్తున్న మార్పులు, దాని ఉపయోగాలు, భవిష్యత్తు అవకాశాలపై సమగ్రంగా వివరిస్తారని ఆయన పేర్కొన్నారు. న్యూరోసర్జరీ విభాగాధిపతి, డా. వి.వి. రమేష్ చంద్ర,వైద్య విద్యలో ఏ.ఐ. పాత్ర బోధన, శిక్షణ అంశంపై ప్రసంగిస్తూ, ఏ.ఐ ఆధారిత సాంకేతికతల ద్వారా విద్యార్థులకు వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా అభ్యాస అవకాశాలు, వర్చువల్ సిమ్యులేషన్‌లు, క్లినికల్ నైపుణ్యాల శిక్షణ, తక్షణ మూల్యాంకనం వంటి సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగాధిపతి డా.శివరామ కృష్ణ మాట్లాడుతూ ఏ.ఐ. వినియోగంతో పాటు వైద్య నైతిక విలువలు, రోగుల వ్యక్తిగత సమాచార గోప్యత, సమాచార సమ్మతి డేటా భద్రత వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కమ్యూనిటీ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ వైద్య పరిశోధనల్లో కృత్రిమ మేధ విప్లవాత్మక మార్పులకు దోహదపడు తోందని తెలిపారు. కొత్త ఔషధాల అభివృద్ధి, క్లినికల్ ట్రయల్స్ రూపక ల్పన, జన్యు పరిశోధనలు, ఖచ్చిత వైద్యం వంటి రంగాల్లో ఏ.ఐ. విశేష సేవలందిస్తోందన్నారు. స్విమ్స్ ఐటి విభాగం సందీప్ రెడ్డి, డిప్యూటీ రిజిస్ట్రార్ ఎర్రమరెడ్డి, న్యూరోసర్జరీ, సర్జికల్ గ్యాస్ట్రోఎంట్రాలజీ, కమ్యూనిటీ మెడిసిన్, ప్లాస్టిక్ సర్జరీ, బయోకెమిస్ట్రీ విభాగం, మెడిసిన్ విభాగం వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క ఓటరు... ఓటు హక్కు కోల్పోకూడదు

### గంజి మాధవయ్య



పుత్తూరు, జూలై 8 ప్రభాతవార్త :

పుత్తూరు రూరల్ మండలం పరిధిలోని ఏ ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకూడదని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య స్పష్టం చేశారు. బుధవారం తన స్వగృహంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియపై తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్లు, కో కన్వీనర్లు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్ ప్రక్రియ పూర్తయ్యేందుకు ఈ నెల 15 వరకూ మాత్రమే సమయం వుందని అందువల్ల పార్టీ బూల్ లెవల్ ఏజెంట్లు, నాయకులు, కార్యకర్తలంతా ప్రతి ఒక్కరికీ ఓటు వుండేలా బాధ్యత తీసుకోవాలని సూచించారు. టిడిపి బలంగా వుండే ప్రాంతాల్లో సాంకేతిక లోపాలతో ఓట్లు కోల్పోయే పరిస్థితి తలెత్తకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. సమావేశంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల డిజిటలైజేషన్‌కు శ్రీకారం

### ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి



జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశం

చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:

జిల్లాలో గ్రంథాలయ డిజిటలైజేషన్ ప్రక్రియను దశలవారీగా శ్రీకారం చుట్టనున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో బుధవారం చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి అధ్యక్షతన జిల్లా గ్రంథాలయ సంస్థ బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ సభ్యులతో పాటు జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారులు, సమాచార పౌరసంబంధాల శాఖ, వయోజన విద్యాశాఖ అధికారులతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ రెడ్డివారి గురువారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రంథాలయాల అభివృద్ధి, డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందన్నారు. అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల అవసరాలను అనుగుణంగా పుస్తకాల కొనుగోలు, మౌళిక వసతుల కల్పన వంటి వాటిపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఉద్యోగుల జీతాలు, పెన్షనర్ల పెన్షన్లకు రూ.8.80 కోట్లు ఆమోదించగా, గ్రంథాలయాల మరమ్మత్తుకు రూ.25 లక్షలు, నూతన గ్రంథాలయాల నిర్మాణాలకు రూ.3 కోట్లు మంజూరు చేశారు. అలాగే జిల్లా కేంద్ర గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి గతంలో విడుదలైన రూ.1.50 కోట్లతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సమావేశానికి చైర్మన్ వివరించారు. తొట్టంబేడులో గ్రంథాలయ నిర్మాణం పూర్తయ్యిందని, అలాగే వరదయ్యపాళెంలో గ్రంథాలయ భవనం మరో నెల రోజుల్లో సిద్ధం కానుందన్నారు. అలాగే గ్రేడ్-1, గ్రేడ్-2 గ్రంథాలయాలకు కంప్యూటర్ల కొనుగోలుకు రూ.20 లక్షలు, ఫర్నిచర్, ఇతర సౌకర్యాలకు రూ.50 లక్షలను సమావేశం ఆమోదించింది. అలాగే పాఠకులు కోరే పుస్తకాల కొనుగోలుకు రూ.30 లక్షలు, పోటీ పరీక్షలకు అవసరమైన ఆన్ డిమాండ్ పుస్తకాల కొనుగోలుకు అదనంగా రూ.10 లక్షలు కేటాయించాలని సమావేశం నిర్ణయించింది. జిల్లాలో తిరుపతి, మదనపల్లి, పలమనేరు గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా అభివృద్ధి చేయనున్నట్లు, అలాగే సిఎస్ఆర్ నిధులతో శ్రీకాళహస్తి, సత్యవేడు గ్రంథాలయాలను ఆధునీకరించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆర్‌విఆర్ఎస్ఎస్ శర్మ, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

9CTR 2:9CTR 2.qxd 7/8/2026 11:43 PM Page 1



## సంక్షేమం.. అభివృద్ధితో ప్రజలకు చేరువకావాలి

**– ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం**

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నేతలు, కార్యకర్తలు ప్రజలకు చేరువ కావాలని ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం సూచించారు. బుధవారం కుప్పంలో 16,17,18వార్డుల పార్టీ కేడర్‌తో ఆయన సమావేశం నిర్వహించారు.ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించి వారిలో సానుకూలత పెరిగేలా చూడాలన్నారు. అర్హులకు సంక్షేమ పథకాల్లో లబ్ధి కలిగేలా పార్టీ శ్రేణులు చొరవ చూపాలన్నారు. రెండేళ్లలో జరిగిన అభివృద్ధి, పెద్ద ఎత్తున వస్తున్న పరిశ్రమలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పార్టీ బలోపేతంకు చొరవ చూపాలన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు సోమశేఖర్, జాకీర్, నేతలు ఆర్ఆర్ రవి, శ్యాంసుందర్, శ్రీదర్, సుబ్బు, నరసింహులు, శ్రీధర్, మంజు, హర్షధర్మతేజ, ముజీబ్, గణేష్, దయాకర్, ప్రమోద్, జాలు, గీతమ్మ,ఖాసిం పాల్గొన్నారు.

## ఎన్యుమరేషన్ ఫారాలు త్వరగా అందించాలి : తహశీల్దార్

శాంతిపురం, జూలై 8 ప్రభాతవార్త



సర్ ప్రక్రియలో భాగంగా ప్రజలు తమ ఎన్యుమరేషన్ ఫారాలను రెండు రోజుల్లోపు బిఎల్ఒలకు అందించాలని తహశీల్దార్ తనూజ కోరారు. ఈనెల 14వతేదితో సర్ ప్రక్రియ ముగుస్తుందన్నారు. తప్పులు లేకుండా ఓటుహక్కు కోల్పోకుండా బిఎల్ఒల వద్దకు ఎన్యుమరేషన్ ఫారాలు పూరించి అందజేయాలన్నారు. ప్రజలకు ఏదేని సందేహాలు ఉంటే తహశీల్దార్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. మండలంలో 48760 మంది ఓటర్లకు గాను 16500మంది ఇంకా ఫారాలు అందించాల్సి ఉందన్నారు.

## ప్రభుత్వ ఐటిఐలో 13 నుండి కౌన్సెలింగ్

చిత్తూరుహెల్త్, జులై 8 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా ప్రభుత్వ పురుషుల ఐటిఐలో 2026-27 విద్యా సంవత్సర ప్రవేశాలకు ధృవపత్రాల పరిశీలన కౌన్సెలింగ్‌ను జులై 13, 14, 15 తేదీల్లో నిర్వహించనున్నట్లు జిల్లా కన్వీనర్, చిత్తూరు ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ ఆర్.రవీంద్రారెడ్డి తెలిపారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యే అభ్యర్థులు జులై 13వ తేదీ ఉదయం 10 గంటలకు చిత్తూరు ప్రభుత్వ ఐటిఐలో హాజరు కావాలని, ధృవపత్రాల పరిశీలనకు అవసరమైన అన్ని ఒరిజినల్ సర్టిఫికేట్లతో పాటు వాటి ప్రతులను తప్పనిసరిగా అభ్యర్థులు తీసుకోవాలని ప్రిన్సిపల్ రవీంద్రారెడ్డి స్పష్టం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు గాయాలు

గుడిపాల, జులై 8 ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ గాయపడిన సంఘటన బుధవారం తెల్లవారుజామున మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించిన వివరాల మేరకు చిత్తూరు-వేలూరు జాతీయ రహదారి ఎంసిఆర్ క్రాస్ వద్ద బెంగళూరు నుండి చెన్నై వైపుకు మోటార్ సైకిల్ స్పేర్ పార్ట్స్ తీసుకువెళ్తున్న లారీని బియ్యం లోడ్డుతో తమిళనాడు రాష్ట్రం ధర్మపురి వైపుకు వెళ్తున్న లారీ ఢీకొంది. బియ్యం లోడ్‌తో వెళ్తున్న లారీ డ్రైవర్ అతివేగంగా తన వాహనంను నడుపుకుంటూ ముందు వెళ్తున్న లారీని గుద్ది అదుపు చేయలేక ఎంసిఆర్ క్రాస్ వద్ద వున్న ఫ్లైఓవర్ గోడుకు గుద్దడంతో లారీ డ్రైవర్ సచిన్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ ప్రమాదంలో క్లీనర్ రాజేష్‌కు స్వల్ప గాయాలు అయ్యాయని ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

## అందరి సహకారంతోనే ప్రమాదాలకు అడ్డుకట్ట

గుడిపాల, జులై 8 ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరి సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను కట్టడి చేయవచ్చునని గుడిపాల ఎస్ఐ రామ్మోహన్ అన్నారు. చీలాపల్లి క్రాస్ రోడ్డు పరిసరాల్లో తరచు ప్రమాదాలు జరుగుతుండటంతో ఎస్ఐ రామ్మోహన్ బుధవారం పరిశీలించారు. చీలాపల్లి జంక్షన్‌లో ప్రైవేటు, ఆర్టీసీ బస్సులు, అలాగే ఎక్స్‌ప్రెస్ హైవే మీదకు వెళ్ళడానికి వాహనాలు అక్కడి రోడ్డు ప్రక్కన జంక్షన్‌లో నిలుపుదల చేయడంతో వెనుకవైపు నుండి వచ్చే వాహనాలకు హైవే మీద వెళ్తున్న వాహనాలు కన్పించకపోవడం వల్ల తరచు ప్రమాదాలు జరుగుతుంటాయన్నారు. ప్రైవేటు, ఆర్టీసీ బస్సులు ఇకపై జంక్షన్ దాటిన అనంతరం రోడ్డుకు ప్రక్కగా నిలుపుదల చేయాలని సూచించారు.

## ప్రజల గుండెల్లో వైఎస్ గూడు

యాదమరి, జులై 8 ప్రభాతవార్త:



దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్నారని మండల వైకాపా నాయకుడు, మాజీ జడ్పీటీసీ మనోహర్ పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని మండల వైకాపా కార్యాలయంలో బుధవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి మాజీ జడ్పీటీసీ మనోహరన్, పెరుమాళ్ళపల్లి మనోహర్‌రెడ్డి తదితరులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మనోహరన్ మాట్లాడుతూ దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పలు పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కరుణాకర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుల్లంపేటలో వైయస్ఆర్ జయంతి వేడుకలు



*పుల్లంపేట, జులై 8 ప్రభాతవార్త* : మండల కేంద్రంలోని పుల్లంపేట బైపాస్ రోడ్డులో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పుల్లంపేట మండల వైఎస్ ఆర్ సి పి కన్వీనర్ సయ్యద్ ముస్తాక్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పేదలకు, రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మడగలం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ల ప్రజల కోసం వివిధ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహా నాయకుడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రామనాథం జడ్పిటిసి రామనాథం పుల్లంపేట మాజీ సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి మండల బూత్ కన్వీనర్ నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, అనంతయ్య గారి పల్లి కుమార్ రెడ్డి, మూరి శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హరినాథ్ రెడ్డి, జిల్లా యూత్ సెక్రటరీ వెంకట్ రెడ్డి కొత్తపేట ఎంపీటీసీ వెంకటసుబ్బయ్య సయ్యద్ అల్లా బకాష్, సయ్యద్ రిజ్వాన్ మహమ్మద్ గౌస్ రాజగోపాల్ రెడ్డి కొండేటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**రైల్వేకోడూరు రూరల్, జులై 8 ప్రభాతవార్త** రైల్వే కోడూరు మండలంలో బుధవారం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి కార్యక్రమాన్ని రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివ సాయిలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి భారీ పూలమాలతో నివాళులు అర్పించి అనంతరం భారీ కేకును కట్ చేసి వైసిపి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆనాల చంగల్‌రెడ్డి, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు, ఆవిరమణ, గోపి,అనంతరాజుపేట మైనార్టీ నాయకులు షఫీ,బత్తలమని, పుష్పలత, మైనార్టీ నాయకులు ముజీబ్,కోడూరు మస్తాన్, టక్ సుబ్బ రామ రాజు,ఓబనపల్లిధనంజయనాయుడు,ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ కీలకం

**పెనగలూరు, జూలై 8 ప్రభాతవార్త** మండలంలోని చక్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పెనగలూరు సబ్‌ఇన్స్పెక్టర్ అరుణ్ కుమార్ రెడ్డి సందర్శించి విద్యార్థులకు వివిధ రకాల నేరాలు, భద్రత అంశాలు, ప్రవర్తన నియమాలు గురించి అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు జరిగే విధానం, వాటి బారిన గురికాకుండా వుండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి పూర్తి అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటి విషయాలు ప్రతి విద్యార్థిని, విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు. బాలికలు, మహిళల పట్ల జరిగే అఘాయిత్యాలను వెంటనే సమాచారం ఇవ్వాలని, ప్రతి ఒక్కరు శక్తి యాప్ ను తమ చరవాణిలో వుంచుకోవాలని అలాగే యాప్ ను ఉపయోగించే విధానం తెలియజేశారు. మాదక ద్రవ్యాలు వినియోగం అత్యంత నేరం అని హెచ్చరించారు. ఇటీవల పాఠశాలలో దొరికిన బంగారు ఉంగరాన్ని ప్రధానోపాధ్యాయులకు తెలియజేసి పోగొట్టుకున్న వ్యక్తికి అందించడంలో నిజాయితీగా వ్యవహరించినందుకు ఉదయ్ కిరణ్ అనే తొమ్మిదో తరగతి విద్యార్థిని మెడల్‌తో అభినందన తెలిపారు. ప్రధానోపాధ్యాయులు గోపాల కృష్ణ మాట్లాడుతూ పాఠశాల ఆస్తుల పరిరక్షణకు పోలీస్ సహకారం అందించాలని కోరారు. ఉపాధ్యాయ బృందంతో కలిసి సబ్‌ఇన్స్పెక్టర్‌ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు హరి ప్రసాద్,ప్రసాద్ రావు,శివ నరసింహులు, కృష్ణ కుమారి, ప్రమీల, పరిమళ, దేవమణి, శ్రీదేవి, షబానా తదితరులు పాల్గొన్నారు.

## బస్సు కింద పడి వృద్ధురాలు మృతి

పలమనేరు, జూలై 8 ప్రభాతవార్త



పలమనేరు ఆర్టీసీ బస్టాండు ఎదురుగా క్లాక్ టవర్ వద్ద బుధవారం మధ్యాహ్నం గుర్తు తెలియని వృద్ధురాలు బస్సు కింద పడి మృతి చెందింది. బస్టాండు నుండి డిపోకు వెళ్ళడానికి బస్సు వెళుతుండగా పక్కనే ఉన్న వృద్ధురాలు హఠాత్తుగా రోడ్డు దాటుతూ బస్సు కింద పడిపోయింది. రెండు కాళ్ళు విరిగి తీవ్రంగా గాయపడ్డ వృద్ధురాలిని 108 సిబ్బంది పలమనేరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంఎల్ ఏ చే సోలార్ చార్జర్ ప్రారంభం

పలమనేరు. జూలై 8. (ప్రభాతవార్త)



పలమనేరు ఆర్టీసీ బస్టాండు ఎదురుగా క్లాక్ టవర్ వద్ద బుధవారం మధ్యాహ్నం సోలార్ చార్జర్ ను. ఎంఎల్ ఏ అమరనాధరెడ్డి ప్రారంభించారు. పలమనేరు చెందిన యువ శాస్త్రవేత్త పవన్ ఈ సోలార్ చార్జర్ ను రూపొందించారు. పవన్ ను ఎంఎల్ ఏ అభినందించారు. సోలార్ చార్జర్ ద్వారా అత్యవసరంగా ఫోన్లో ఛార్జింగ్ అయిపోతే ఉచితంగా ఛార్జ్ చేసుకోవచ్చు. పవన్ గతం లోనూ ఎన్నో ప్రయోగాలు చేశారు. ఇళ్లలో రిమోట్ కంట్రోల్స్ ద్వారా లైట్లు వెలిగించడం. బోరు మోటార్లు ఆన్ చేయడం. ఆఫ్ చేయడం. గాలి మరల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం వంటి ప్రయోగాలు విజయవంతంగా చేశాడు. ఇతని ప్రతిభను గుర్తించి గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసాపత్రం, మెమెంటో అందజేశారు.

## 14లోగా సర్ ఫారాలు ఇవ్వండి. తహసీల్దార్

వి.కోట, జూలై 8 ప్రభాతవార్త:



సర్-2026 ఎన్యుమరేషన్ ప్రక్రియకు వారం రోజులే గడువు ఉందని తహసీల్దార్ సూర్యప్రకాష్ నాయక్ తెలిపారు.మండలంలో 21 వేల ఎన్యుమరేషన్ ఫారాలు ఇంకా ఓటర్ల నుంచి రావాల్సి ఉందని తెలిపారు. ఓటర్లు నిర్లక్ష్యం చేయవద్దని, తప్పనిసరిగా ఫారాలను పూర్తి వివరాలతో నింపి సంబంధిత బి ఎల్ ఓ కు వెంటనే అందజేయాలని పిలుపునిచ్చారు. 14 తర్వాత ఫారాలు స్వీకరించబోమని, గడువు దాటితే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి

బైరెడ్డిపల్లి, జూలై 8 ప్రభాతవార్త

బైరెడ్డిపల్లి మండలం ఎంపీడీవో కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు (వాసు) అధ్యక్షత వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలు చేస్తూ తమ నాయకుడిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ వాసు ప్రసంగిస్తూ, వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు పేదలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి బైరెడ్డిపల్లి మండల నాయకులు వైయస్సార్సీపి ప్రధాన కార్యదర్శి మొగసాల కృష్ణమూర్తి,మొగసాల రెడ్డప్ప జడ్పిటిసి కేశవులు శాంతిపురం జడ్పిటిసి శ్రీనివాసులు ఎంపీటీసీ, సర్పంచులు వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 61 మందికి మెంబర్షిప్ డిపాజిట్ చేయించారు

పూతలపట్టు, జూలై 8 ప్రభాతవార్త



పూతలపట్టు గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులు భాగంగా పూతలపట్టు ఎక్స్ హెచ్డిసి చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గుంటూర్ మురళి పూతలపట్టు గ్రంథాలయంలో విద్యార్థులు పుస్తకాపట్టణం చేయాలని ఆ మెంబర్షిప్ డిపాజిట్ 61 మందిని చేర్పించడం జరిగినది. విద్యార్థులలో నైపుణ్యత పెంచుటకు పుస్తకపట్టణం చేసి గ్రంథాలయంలో పుస్తకాలను ఇంటికి తీసుకెళ్లి చదవాలని వారు పిలుపునిచ్చారు. గ్రంథాలయానికి విద్యార్థులు అందరూ కూడా వచ్చి పుస్తకాలను చదవాలని, విజ్ఞాన భాండాగారాలను మనం ఉపయోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. పలువురు నాయకులు అధికారులు గ్రంథాలయ అధికారుల రవీంద్రబాబు మురళిని అభినందించారు.

## సర్ కార్యక్రమంకు ప్రజలు సహకరించాలి : కమీషనర్

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త



కేంద్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) కార్యక్రమంకు మున్సిపల్ పరిధిలోని ప్రజలు సహకరించాలని కమీషనర్ శ్రీనివాసరావు కోరారు. ప్రతి ఓటరు తమ బిఎల్ఒల వద్ద లేదా దగ్గల్లో ఉన్న సచివాలయాలను సంప్రదించి ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు నమోదు చేసి బిఎల్ఒల వద్ద అందించాలని కోరారు. అలా నమోదు చేయకుంటే ఓటు హక్కును కోల్పోవడం జరుగుతుందన్నారు. కుప్పం మున్సిపాలిటీలో మొత్తం 39984మంది ఓటర్లలో ఇప్పటిదాకా 67శాతం అనగా 26857మంది ఓటర్లు మా త్రమే సర్‌లో నమోదు చేసుకున్నారన్నారు. ఇంకా 33శాతం అనగా 13127మంది ఓటర్లు నమోదు చేసుకోలేదన్నారు. సర్ ప్రక్రియ గడువు ఈనెల 14వతేదితో ముగియనుందన్నారు. అప్పటివరకు ప్రజలు వేచి చూడకుండా తమ బిఎల్ఒలను సంప్రదించి వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు.

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు

**కార్పోరేషన్ డైరెక్టర్ మణి**

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త



రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మొదలియార్ కార్పోరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి పేర్కొన్నారు. బుధవారం చెక్కునత్తం ఆర్ఎస్‌కెలో రైతులకు యాభైశాతం రాయితీతో పశుదాణాను ఆయన పంపిణీ చేశారు. రైతులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుయువత అధ్యక్షుడు కనకరాజు, నేతలు బీరప్ప,మునిరత్నం, తిమ్మప్ప, బాలు, వినోద్, మాదేష్, వెంకటాచలం, గణేష్, రాము, డాక్టర్ కోదండరామయ్య పాల్గొన్నారు.

## పాడి రైతులకు అండగా సిఎం చంద్రబాబు

**– టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్**

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త



కుప్పం ప్రాంతంలోని పాడి రైతులకు సిఎం చంద్రబాబునాయుడు అండగా నిలుస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు రాజగోపాల్ పేర్కొన్నారు. పిబినత్తం, గుడ్లనాయనపల్లి రైతు సేవా కేంద్రాల్లో రైతులకు ప్రభుత్వం రాయితీతో అందిస్తున్న పశుదాణాను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పంలో ఐదు లక్షల లీటర్లు ఉన్న పాలదిగుబడి పది లక్షల లీటర్లకు పెంచడమే ధ్యేయంగా సిఎం చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. పాడి రైతులకు అనుకూలంగా కుప్పం ప్రాంతంలో డెయిరీ పరిశ్రమలు పెద్ద ఎత్తున తీసుకువచ్చారన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో కనీసవేతనాల మండలి సభ్యుడు శరవణ, మాజీ సర్పంచ్ రవి, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఔత్సాహికపారిశ్రామికవేత్తలకోసమే ఎంఎస్ఎంఇ పార్కు

**– ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్**

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త



ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసమే పొగురుపల్లి వద్ద సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఎంఎస్ఎంఇ పార్కును ప్రారంభించినట్లు ఎపిఐఐసి డైరెక్టర్ ప్రేమ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఆయన పొగురుపల్లి పారిశ్రామికవాడను సందర్శించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఎంఎస్ఎంఇ పార్కు గురించి వివరించారు. 44 ఎకరాల్లో 164ప్లాట్లను పారిశ్రామికవేత్తల కోసం ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఇక్కడ చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుచేసుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం కూడా తగు రాయితీలు, అనుమతులు త్వరగా అందిస్తుందన్నారు. ఇంటికో పారిశ్రామికవేత్త లక్ష్యంతో ఇక్కడ పెద్ద ఎత్తున పరిశ్రమలు తెచ్చేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## వైఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం

**– చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జ్ ఎంసి విజయానందరెడ్డి**

చిత్తూరు, జులై 8 ప్రభాతవార్త:



దివంగత సిఎం వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి పాలనలో అన్ని వర్గా ల ప్రజలకు సంక్షేమ పథకాలు అందా యని చిత్తూరు నియోజ కవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజ యానందరెడ్డి అన్నారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని బుధవారం డిసిసిబి కార్యాలయ ఆవరణలోని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీ ఎంసి విజయానందరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మృతి చెంది ఏళ్ళు గడుస్తున్నప్పటికీ ఆయన ప్రజా సంక్షేమం కోసం అమలు చేసిన పథకాలను ప్రజలు ఎవ్వరు మరచిపోలేదన్నారు. దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇప్పటికీ ప్రజల గుండెల్లో గూడు కట్టుకుని వున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, వైకాపా బీసీ నాయకులు జ్ఞానజగదీష్, మాజీ ప్రింటింగ్ ప్రెస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, మహిళా వైకాపా నాయకురాలు గాయత్రిదేవి, చిత్తూరు సహకార చక్కెర ఫ్యాక్టరీ కార్మికుల సంఘ మాజీ అధ్యక్షుడు ప్రసాద్, పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో కొలువైన నేత వైఎస్ఆర్



**– ఎమ్మెల్సీ భరత్**

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త

దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల గుండెల్లో కొలువైన మహానేత అని ఎమ్మెల్సీ, కుప్పం వైకాపా ఇన్‌చార్జ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం వైఎస్ఆర్ 77వ జయంతిని కుప్పంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచారు. అనంతరం కుప్పం బస్టాండ్ వద్దగల వైఎస్ఆర్ విగ్రహంకు పూలమాలలు వేసి పూజలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సిఎంగా వైఎస్ఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను నేటికీ ప్రజలు మరువలేదన్నారు. వైఎస్ఆర్ స్ఫూర్తితో మాజీ సిఎం వైఎస్ జగన్ కూడా ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ పార్టీ అధ్యక్షుడు హఫీజ్, ఉపాధ్యక్షులు మోహన్‌రాం, మునిరాజు, కౌన్సిలర్లు విజయ్‌కుమార్, రాజ్‌కుమార్, నాగరాజు, మణి, నేతలు భ్యాగరాజ్, జివి రమేష్, మూర్తి, బాలాజీ, మునెప్ప, సికెసి నరేష్, జయగోపి, ప్రభాకర్, రమేష్‌రెడ్డి, రాజా, అవినాష్,సారథి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగేలా పనిచేయాలి



**– కడ పి.డి. వికాస్ మర్మత్ – మూడు నెలల కార్యాచరణ సిద్ధం చేయాలి !!**

కుప్పం, జూలై 8 ప్రభాతవార్త

అధికార యంత్రాంగం ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరిగేలా పనిచేయాలని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ ఆదేశించారు. బుధవారం కడ సమావేశ మందిరంలో కడ పి.డి.వికాస్ మర్మత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, పికెఎం ఉడా ఛైర్మన్ డాక్టర్ బిఆర్ సురేష్‌బాబు, సిఎం పిఏ శ్రీకాంత్‌తో కలిసి అధికారులతో ప్రజల్లో సానుకూల అభిప్రాయంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ స ందర్భంగా పి.డి. మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలు ప్రతి పౌరుడికి స్పష్టంగా చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగవంతంగా, పారద ర్శకంగా, నాణ్యతతో అందించాలన్నారు. ప్రతి శాఖ తమ పరిధిలో పనితీరు విశ్లేషించుకోవాలన్నారు. స్థానిక పరిస్థితులు, ప్రజల అవసరాలు గుర్తించి వచ్చే మూడు నెలలకు కార్యాచరణ ప్రణాళికలు రూపొం దించాలన్నారు. అందులో స్పష్టమైన లక్ష్యాలు, బాధ్యతల కేటాయింపు, పురోగతి వంటి అంశాలు ఉండేలా చూడాలన్నారు. ప్రతిశాఖ లక్ష్యాలను చేరుకునే విధంగా చొరవ చూపాలన్నారు. ప్రజల సమస్యల పరిష్కా రంకు వేగవంతంగా చర్యలు చేపడితే ప్రజల్లో ప్రభుత్వంపై సానుకూల దృక్పథం పెరుగుతుందన్నారు. పథకాల అమలులో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, క్షేత్రస్థాయి పర్యటన, ప్రజలతో సత్సంబంధాలు, ఫిర్యాదుల పరిష్కారంకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. లక్ష్యాల సాధనకు కట్టుబడి పనిచేయాలన్నారు. సమావేశంలో కడ ఎపిడి శ్రీనివాసులు రాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైఎస్ఆర్



పాలసముద్రం, జూలై 8 ప్రభాతవార్త

మండలంలోని గుండుబావి వద్ద గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద బుధవారం వైయస్సార్ జయంతి సందర్భంగా వైయస్సార్ అభిమానులు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ తన పాలనలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు వైఎస్సార్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు తులసి యాదవ్ మాజీ పెనుమూరు మార్కెట్ కమిటీ సభ్యురాలు రమాదేవి మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ

రామకుప్పం, జూలై 8 ప్రభాతవార్త

మండలంలోని ఉస్సిగానిపల్లి, మణింద్రం, సింగసముద్రం గ్రామాల్లో రైతులకు కూటమి నేతలు వేరుశనగ విత్తనాలు సబ్సిడీ ద్వారా పంపిణీ చేశారు. రైతులకు నిర్దేశించిన సమయానికి విత్తన కాయలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. మాజీ సర్పంచ్ రామ్మూర్తి, ఇంచార్జ్, కృష్ణప్ప క్లస్టర్ కో ఇంచార్జ్ మంజునాథ్ రెడ్డి, ఏం సి డైరెక్టర్ పవన్ కుమార్, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి



రామకుప్పం, జూలై 8 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర గ్రంధాలయ డైరెక్టర్ మునస్వామి కోరారు. బుధవారం బల్ల పంచాయతీ పరిధిలోని కూటమినేతలతో సమావేశం అయ్యారు. ఓటర్ వెరిఫికేషన్ వేగవంతం చేసేందుకు అధికారులు రాజకీయ పార్టీలతో కలిసి పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ నాగభూషణం, యూనిట్ ఇంచార్జ్ కృష్ణప్ప ,యువత అధ్యక్షుడు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండండి

రామకుప్పం, జూలై 8 ప్రభాతవార్త

గ్రామాల్లోని ప్రజలు డెంగ్యూ వ్యాధిపై అప్రమత్తంగా ఉంది ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించుకోవాలని డాక్టర్లు పూజిత, సాయి శ్రీ, యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి కోరారు. బుధవారం బల్ల గ్రామంలో డెంగ్యూ వ్యాధిపై విద్యార్థులు ర్యాలీ చేపట్టి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకొని దోమల నివారణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బాలు, శ్రావణి, సంధ్య, ఆశా వర్కర్లు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి



పలమనేరు, జూలై 8 ప్రభాతవార్త

స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతిని మంగళ వారం వైఎస్సార్ నాయకులు. కార్యక ర్త లు ఘనంగా జరుపుకున్నారు. ఎంబిటి రోడ్డులోని మార్కెట్ కమిటీ వద్ద వైఎస్ వైఎస్ విగ్రహానికి ఎంఎల్ఏ వెంకటేగౌడ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య మంత్రి గా వైఎస్ చేసిన సేవలు కొని యా డారు. నాయకులు హేమంత్ కుమార్ రెడ్డి. బాలాజీనాయుడు. వెంకటరెడ్డి. కమాల్ భాష. శ్యాం. గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్త, గురువారం 9 జులై 2026

చెలి

# ఇంటి బడ్జెట్‌కు పంచ ప్రణాళికలు !

ప్రభుత్వ బడ్జెట్ సంగతెలా ఉన్నా.. మన ఇంటి పద్దు మాత్రం మనమే రాసుకోవాలి. సంపాదనకు తగ్గట్లు ఖర్చులకు కత్తెర వేసుకోవాలి. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల భారాన్నీ, నిత్యావసరాల ధరా ఘాతాన్నీ భరించాలి. ఆపదలూ, అవసరాల్ని సమన్వయం చేసుకుంటూ.. ఆ సెగ ఇంటిల్లిపాదికీ తగలకుండా చూసుకోవాలి. ఇంటి పద్దులు వేసే ఇల్లాళ్లకు ఆర్థిక క్రమశిక్షణ సూత్రాలివి..




**పొదుపు చేయాలి :** ఎంతసేపూ ఖర్చులేనా? ఏ నెల జీతం అప్పుడే ఖర్చయిపోతే భవిష్యత్తు ఎలా? అందుకే.. ఖర్చులు తగ్గించుకుంటూ కొంత పొదుపులకూ కేటాయించు కోవాలి. అలాగని నెలకు ఎంతో కొంత మొత్తాన్ని తీసి పొదుపు చేస్తే చాలు. అదే ఆర్థిక ప్రణాళిక అనుకుంటారు చాలామంది కానీ, కాదు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాల జాబితాను సిద్ధం చేసుకోవాలి. వచ్చే ఆదాయంలో కనీసం ముప్పై శాతమైనా పొదుపు కోసం కేటాయించుకోవాలి. మీ స్థాయికి తగ్గట్లు రూ.500 నుంచే క్రమానుగత పెట్టుబడులు పెట్టొచ్చు. ఏ యేటికేడు దీన్ని పెంచుకుంటూ వెళ్లడం వల్ల ఆర్థిక స్థిరత్వమూ సాధ్యమవుతుంది. ఇలాకాకుండాఅప్పు చేసి మదుపు చేయడం, అవసరానికి మించి ఖరీదైన వస్తువులు కొనడం వంటివి మీ జీవితాన్ని కల్లోలం చేస్తాయి. దాన్ని గుర్తించి లెక్కలు వేయండి.

**లెక్క తెలియాల్సిందే :** చాలామందికి డబ్బు లెక్కలు పెద్దగా పట్టవు. ఆదాయం, ఖర్చుల వివరాలు రాయడం అసలే ఇష్టం ఉండదు. విలాసాలు, అవసరాలకు మధ్య తేడానూ గుర్తించరు. ఇలాంటప్పుడే చిక్కుల్లో పడేది. మీ ఇంట్లోనూ అలాంటివారున్నారా? అయితే, ఆదాయం, వ్యయాల మధ్య సమతూకం కుదరాలంటే.. ప్రతీ ఖర్చు వివరమూ పద్దులో ఉండాలి.

**అవసరాలు-లక్ష్యాలు :** నేటి అవసరాలను తీర్చుకుంటూనే భవిష్యత్ వ్యయాలనూ అంచనా వేయాలి. ఉదాహరణకు ఇంట్లోకి కావాల్సిన వస్తువులు కొనడం స్వల్పకాలిక అవసరాలు. సొంతిల్లు, కారు కొనాలను కోవడం మధ్యకాలిక లక్ష్యాలు. పదవీ విరమణ, పిల్లల వివాహం దీర్ఘకాలిక వ్యూహాలు. మీఇంటి పరిస్థితులకు అనుగుణంగా వాటిని మీరే నిర్ణయించుకోవాలి. వీటిపై స్పష్టత వస్తేనే.. మన దగ్గర ఉన్న వనరుల్ని ఎలా వినియోగించుకోవాలో తెలుస్తుంది. వాటిని ప్రతి రెండు నెలలకోసారి సమీక్షించుకోవాలి. ఖర్చుల నియంత్రణ సూత్రాన్ని ఇంట్లోని ప్రతి ఒక్కరూ పాటించేలా చూసుకోవాలి.

**అత్యవసర నిధి :...** ప్రణాళిబద్ధంగా పెట్టుబడులు పెట్టే క్రమంలో మధ్యలో ఏదో చిన్న కష్టమొచ్చిందని వాటిని వెనక్కి తీసుకుంటారు చాలామంది. అలా చేయొద్దు. ఈ తీరు మీ ఆర్థిక క్రమశిక్షణను దెబ్బ తీస్తుంది. బదులుగా ఇలాంటి పరిస్థితుల్ని ముందుగానే ఊహించుకోవడం అలవాటు చేసుకోండి. వీటిని దాటే యడానికి కొంత అత్యవసర నిధిని ఏర్పరుచుకోండి. మీ కుటుంబ బడ్జెట్‌లో దీనికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి. దాన్ని ఆపత్కాలంలో ఆరునెలల పాటు రోజువారీ జీవితాన్ని గడపడానికీ, వాయిదాల చెల్లింపులకు ఉపయోగపడేలా సిద్ధం చేసుకోండి. అప్పుడే మీ లెక్క తప్పదు.

**ఖర్చుల నియంత్రణ :..** ఏ వస్తువు కొన్నా ఆచితూచి కొనడం మహిళలకు అలవాటే. కానీ, ఈ మధ్య ఆన్‌లైన్ షాపింగ్.. మనల్ని గాడి తప్పేలా చేస్తోంది. అవసరం లేకున్నా వస్తువుల్నీ దుస్తుల్నీ కొనేస్తున్నాం, ఇందుకు ఆకర్షణీ యమైన చిత్రాలూ, ప్రకటనలూ, రాయితీలు వంటివి ఏవైనా కావొచ్చు. ఈ-వ్యాలెట్లలో డబ్బులు నింపి ఉంచడం, ఆయా షాపింగ్ వెబ్‌సైట్లలో కార్డుల వివరాలు నమోదు చేయడం ఆటోమేటిక్ డెబిట్ ఆప్షన్లు తీసుకోవడం వంటి సదుపాయం వల్ల కూడా త్వరపడి కొనేస్తుంటాం. వాటికి దూరంగా ఉండండి. ఒకవేళ ఏదైనా కొనాలనుకున్నా వాయిదాలు చెల్లించేలా కాకుండా పొదుపు చేసి కొనడానికి ప్రయత్నించండి. ఇవన్నీ మీ బడ్జెట్ పద్దుల్ని తలకిందులు కానివ్వవు.



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

ప్రశ్న: మా అమ్మ మరణభయంతో బాధపడుతోంది. అప్పుడప్పుడు 'నేను చనిపోతానేమో' అని ఏడుస్తోంది. మేమంతా ధైర్యం చెప్పినప్పుడు కొంతసేపు ప్రశాంతంగా ఉన్నా, మళ్లీ అదే ఆందోళనకు గురవుతోంది. గత ఆరు నెలలుగా ఈ సమస్య తరచూ కనిపిస్తోంది. కొన్నిసార్లు గుండె దడ కూడా వస్తోంది. ఆకలి, నిద్ర కూడా కొంత తగ్గాయి. ఆమె వయస్సు 60 సంవత్సరాలు. పదేళ్లుగా రక్తపోటు, మధుమేహానికి మందులు వాడుతున్నారు. టీచర్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. మా నాన్నకు 70 సంవత్సరాలు. ఆయన కూడా రిటైర్డ్ టీచర్. ఆయన ఆరోగ్యంగా ఉన్నారు. కుటుంబ సభ్యులందరం అమ్మను ఎంతో ప్రేమగా చూసుకుంటున్నాం. నేను కూడా అదే ఊరిలో ఉండడంతో తరచూ వెళ్లి కలుస్తుంటాను. అయినా ఆమె ఎందుకు ఇలా బాధపడుతోందో అర్థం కావడం లేదు. దీనికి పరిష్కారం ఏమిటి?

- ఒక సోదరి, నెల్లూరు

## వ్యథ కౌన్సెలింగ్‌తో మరణభయం తగ్గుతుంది !



**జవాబు:** మీ అమ్మలో కనిపిస్తున్న లక్షణాలను బట్టి థానటో ఫోబియా, లేదా మరణ భయం ఉండే అవకాశం కనిపిస్తోంది. అంటే చనిపోతాననే ఆలోచన లేదా మరణం గురించి మితిమీరిన భయం, ఆందోళన కలగడం. వృద్ధాప్యంలో కొంతమందికి మరణం గురించి అప్పుడప్పుడు ఆలోచనలు రావడం సహజమే. అయితే ఆ భయం రోజువారీ జీవితాన్ని ప్రభావితం చేసేంతగా పెరిగితే మాత్రం దానిని నిరక్ష్యం చేయకూడదు. ఇలాంటి సమస్యతో బాధపడుతున్నవారిలో గుండె దడ, చెమటలు పట్టడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం, తలనొప్పి, నిద్రలేమి, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. కొన్నిసార్లు ఇది ఆందోళన రుగ్మత లేదా డిప్రెషన్‌తో కూడా కలిసి ఉండవచ్చు.మీ అమ్మలో ఈ సమస్య గత ఆరు నెలలుగా కొనసాగుతు న్నందున ఒక సైకాలజిస్ట్‌ను సంప్రదించి కౌన్సెలింగ్ (సైకోథెరపీ) చేయించడం మంచిది. అవసరమైతే సైకియాట్రిస్టు పరీక్షించి మందులు కూడా సూచించవచ్చు. సరైన చికిత్సతో ఈ సమస్య చాలా వరకు తగ్గే అవకాశం ఉంటుంది. అలాగే కుటుంబ సభ్యులు ఆమెకు ఎల్లప్పుడూ ధైర్యం చెప్పాలి. వీలైనంత వరకు ఆమెను ఒంటరిగా ఉండనివ్వకుండా, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో కలిసి సమయం గడిపేలా చూడాలి. ఆమెకు ఇష్టమైన పనులు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పుస్తక పఠనం, సంగీతం వంటి వ్యాపకాలు కల్పించడం కూడా ఉపయోగపడు తుంది. రక్తపోటు, మధుమేహం నియంత్రణలో ఉండేలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలి. సమతుల ఆహారం, ప్రతిరోజూ అర్థ గంట నడక, తగిన నిద్ర ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. అలాగే థైరాయిడ్, విటమిన్ బి 12, విటమిన్ డి వంటి లోపాలు ఉన్నాయేమో వైద్యుల సలహాతో పరీక్షలు చేయించుకోవడం మంచిది. సమయానికి కౌన్సెలింగ్, అవసరమైన వైద్య చికిత్స, కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి ఉంటే మరణ భయం క్రమంగా తగ్గి, ఆమె మళ్లీ ప్రశాంతమైన జీవితాన్ని గడపగలుగుతారు.

## స్క్రబ్ మసాజ్ మంచిదే !

ముఖం మీద స్క్రబ్ రాసుకోవటం మంచిదే. దీనివల్ల మృత కణాలు తొలగి పోతాయి. ముఖ్యంగా దుమ్ము, ధూళి కారణంగా ముఖం మీద అట్టకట్టినట్లుంది. దీనివల్ల సిబం ఉత్పత్తి అయి చర్మం జిడ్డుగా మారి రకరకాల సమస్యలు వస్తాయి. అందుకే స్క్రబర్స్‌తో ముఖాం రుద్దుకోవాలి. స్క్రబ్ చేసే ముందు కచ్చితంగా ముఖాన్ని గోరు వెచ్చటి నీటితో కడిగేయాలి. ఆ తర్వాత మెత్తని టవల్‌తో తుడుచు కోవాలి. ఇలా స్మూత్‌గా ఉన్నప్పుడే స్క్రబ్ చేసుకోవాల్సి ఉంటుంది. బొబ్బాయి స్క్రబ్, గ్రీన్ టీ స్క్రబ్, కోకనట్-నిమ్మ స్క్రబ్, కుకుంబర్ మింట్ స్క్రబ్. లాంటి చల్లని స్క్రబ్స్ మాత్రమే ముఖం మీద అప్లై చేయాలి. ఇలా చేయటం వల్ల చర్మం చల్లగా ఉంటుంది. స్క్రబర్స్‌తో మరీ గట్టిగా చర్మాన్ని రుద్దుకూడదు. దీనివల్ల చర్మం ఎర్రగా కందిపోతుంది. మరిన్ని చర్మ సమస్యలు వస్తాయి. మొత్తానికి ముఖ చర్మం బట్టి స్క్రబర్స్ ఎంపిక చేసుకోవాలి. ముఖ చర్మం మీద మసాజ్‌లా మెలగా రుద్దాలి. దీని వల్ల రక్తప్రసరణ సాఫీగా జరుగుతుంది. ముఖం కాంతివంతంగా మెరుస్తుంది.



## సాయి వైభవం

శిరిడి సాయి నామం 'అపూర్వం, అద్భుతం అసామాన్యం. అతి శక్తివంతం, సాయి నామాన్ని నిరంతరం భక్తి శ్రద్ధలతో జపించే వారికి సర్వ పాపాలు ప్రక్షాళన అవుతాయి. ఆ సాయినాథుని సన్నిధికి సత్వరం చేరుకోగలము. తెలిసీ, తెలియక మనం చేసిన పాపాలు నిళించి పోవాలంటే సాయి నామాన్ని పట్టుకోవడం ఒక్కటే చక్కని మార్గం. ఈ కలియుగంలో సర్వ పాపములు ప్రక్షాళన కావడానికి, భక్తి మార్గంలో వయనించి ఆ సాయినాథునిలో ఐక్యం కావడానికి, నిరతరం మానవాళిని పట్టి పీడించే అరిషడ్వర్గముల నుండి విముక్తి కావడానికి అతి సులువైన మార్గం నామ జపం చేస్తే ఇక ఏ యుగ్య యాగాదులు అవసరం వుండవు. అతి సులభంగా ఆ భగవంతుని దర్శించగగలము. ఎన్నో వేల జన్మలలో అపారమైన పుణ్యం చేసుకొని వుంటే తప్ప సాయి భక్తులం కాలేము. ఆ పరరబహ్మ స్వరూపమైన శిరిడీ సాయికి శిష్యులం కాగలిగాము అటే కొన్ని వేల జన్మలలో మనం చేసుకున్న అదృష్టం అంటే అతిశయోక్తి కాదు. కాని మాయలో పడిపోయిన మనము ఈ విషయాన్ని గ్రహించలేక మామిడి పూత వలె మధ్యలోనె రాలి పోతున్నాం లేక గురువారం భక్తులుగా మిగిలిపోతున్నాం. మనకు ఆ భగవంతుడైన సాయి కేవలం గురువారం మాత్రమే గుర్తుకు రావడం నిజంగా మన దురదృష్టకరం. సాయిని కేవలం కోరికలు తీర్చే యంత్రంగానే వినియోగించుకుంటున్నాం. సాయి భక్తులమైన మనము సాయి నుండి కోరవలసింది భౌతికమైన ఇహిళపరమైన కోరికలు కాదు. కోరికలు కలుగని స్థితిని ప్రసాదించమని సాయి జీవితం నుండి తెల్సుకోవల్సింది కరుణ, దయ, ప్రేమ, పరిపూర్ణమైన వైరాగ్యం, పాపభీతి కలిగి వుండడం నిరంతరం సాయినే ధ్యానించు. నిరంతరం సాయి నామస్మరణ చెయ్యి, నిరతరం సాయితోనే మాట్లాడు, జీవితాన్ని సాయి మయం చేసుకోవలెయును.

## శొంఠితో మేలు



శొంఠి పొడి వేసి టీ కాస్తే.. ఆ రుచి భలే పసందుగా ఉంటుంది. జలుబు, దగ్గు నుంచి ఉపశమనం కూడా. ఇవే కాదు శొంఠితో మరిన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయండోయ్!

* రోజూ కాసింత శొంఠిపొడిని ఆహారంలో చేర్చుకుంటే నెలసరి సమయంలో అధిక రక్తస్రావంతో బాధపడే వాళ్లకి చక్కని ఉపశమనం దొరుకుతుంది. మొదటి మూడు రోజులు శొంఠిపొడి వేసిన అన్నం ¿తింటే నొప్పి కూడా తగ్గుతుంది.
* కాలి పిక్కలు పట్టేయడం, కండరాల నొప్పులతో బాధపడటం వంటి సమస్యలుంటే ఇది మంచి ఔషధం.
*. కొవ్వుని కరిగించడంలో శొంఠి ముందుంటుంది. ట్రైగ్లిజరాయిడ్ సమస్యతో బాధపడేవారు. కొన్ని రోజులు శొంఠి టీ తాగితే చక్కని ఫలితం కనిపిస్తుందట.
* శరీరం లోపలి వాపులకి, కీళ్లదగ్గర పట్టేసిట్టుగా ఉన్నా ఇది మేలు చేస్తుంది.

## 'డ్యూ డేట్' చిత్రం ప్రారంభం !




పీఆర్‌ఓగా, జర్నలిస్ట్‌గా తెలుగు సినీ పరిశ్రమలో అందరికి సుపరిచితుడైన ఏలూరు శ్రీను నిర్మాతగా మారుతూ, మరో నిర్మాత పవన్ తరిగోపులతో కలిసి నిర్మిస్తున్న చిత్రం 'డ్యూ డేట్' చిత్రం ప్రారంభోత్సవ పూజా కార్యక్రమాలు బుధవారం హైదరాబాద్‌లో పలువురు సినీ ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగాయి. వర్షిష్ స్టూడియోస్ పతాకంపై ఆనంద్.కె. దర్శకత్వంలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. ఈ సందర్భంగా హీరో లోమేష్ పూడిపెద్ది, హీరోయిన్ జయశ్రీతో పాటు కీలక పాత్రల్లో కనిపించబోతున్న ప్రణీత పట్నాయక్, విజ్ఞానిలపై చిత్రీకరించిన ముహుర్తపు సన్నివేశానికి ప్రముఖ దర్శకుడు మారుతి క్లాప్ నివ్వగా, సక్సెస్‌ఫుల్ నిర్మాత బన్నీవాస్ కెమెరా స్విచ్చాన్ చేశారు. ఇటీవల సక్సెస్‌లకు కేరాఫ్ అడ్రస్‌లుగా మారిన నిర్మాతలు ఎస్‌కేఎన్, ధీరజ్ మొగిలినేని, వంశీ నందిపాటిలు చిత్ర దర్శకుడికి స్క్రిప్ట్‌ను అందజేశారు. ఈ ప్రారంభోత్సవ వేడుకకు, దర్శకుడు విజయ్ కనకమేడల, విఐ ఆనంద్‌లతో పాటు పలువురు దర్శకులు, నిర్మాతలు పాల్గొన్నారు. ప్రజెంట్ బర్నింగ్ ఇష్యూ ఆధారంగా అల్లుకున్న ఈ కమర్షియల్ కోర్ట్ రూమ్ డ్రామా ఆద్యంతం ఎంతో ఆసక్తికరంగా ఉత్కంఠభరితంగా ఉంటుందని, టైటిల్ దగ్గర నుంచి సినిమాలోని ప్రతి అంశం ప్రేక్షకులకు కొత్తదనంతో పాటు పూర్తి సంతృప్తిని కలిగించే కథ.

## 'కొత్త సినిమా' 'మేము కూడా సినిమా తీసినామురో' సాంగ్ లాంచ్



సినిమా పట్టణంలోనే కాదు పల్లెపల్లెనా ఉంటుందని నిరూపిస్తూ కొత్త దర్శకుడు అజర్ లోకల్ టాలెంట్‌తో స్థానికంగా రూపొందించిన సినిమా 'కొత్త సినిమా'. ఈ సినిమాతో వంద మంది న్యూ టాలెంట్ టాలీవుడ్‌కు పరి చయం కావడం విశేషం. సురేశ్, రాకేష్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న ఈ చిత్రానికి అజర్ స్టోరీ స్క్రీన్ ప్లే డైరెక్షన్‌తో పాటు డైలాగ్స్, ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మహమ్మద్ వాసిమ్ అక్రమ్, సాగి సుధీర్ రావు, యడండ్ల సతీష్ యాదవ్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా కోసం చరణ్ అర్జున్ లిరిక్స్ రాసి కంపోజ్ చేసిన 'మేము కూడా సినిమా తీసినామురో..' పాటను ఈ రోజు హైదరాబాద్‌లో ఘనంగా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, దర్శక నిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ సాయిలు కంపాటి, నటుడు సాగర్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో నటుడు సురేశ్ మాట్లాడుతూ మాది గోదావరిఖని దగ్గర మార్కండేయ కాలనీ. నేనొక కిరణా షాప్ నడుపుకుంటూ ఉంటాను. నాకు సినిమాల మీద ఇష్టం ఉండేది. అజర్ ఆడిషన్స్ కోసం మా గోదావరిఖని వచ్చినప్పుడు నేనూ వెళ్లాను. వెనక నిలబడే చిన్న పాత్ర దక్కితే చాలు అనుకున్నాను. కానీ ఈ సినిమాలో నాకు లీడ్ రోల్ ఇచ్చారు. అజర్‌కి థ్యాంక్స్ ప్రొడ్యూసర్ మహమ్మద్ వాసిమ్ అక్రమ్ మాట్లాడుతూ మా కొత్త సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన పెద్దలందరికీ థ్యాంక్స్. టైటిల్ కు తగినట్లే మా సినిమా నిజంగా కొత్తగా ఉంటుంది. మీరంతా థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుతున్నా. అన్నారు. ప్రొడ్యూసర్ సాగి సుధీర్ రావు. అజర్ ఈ చిత్రంతో వందమంది కొత్త వాళ్లను పరిచయం చేయడం అభినందనీయం నటుడు రాకేష్ మాట్లాడుతూ మా స్వస్థలం రామగుండం. నేను సింగరేణి ఎంప్లాయ్ ని. సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఆసక్తి ఉండేది. అయితే మధ్య తరగతి కుటుంబం కావడం వల్ల హైదరాబాద్ వచ్చి సినిమా అవకాశాల కోసం ప్రయత్నించే వీలు దొరకలేదు. అజర్ అన్న మా ఊర్లో ఆడిషన్స్ చేస్తున్నారని తెలిసి వెళ్లాను. మెయిన్ లీడ్‌కు నన్ను సెలెక్ట్ చేశారు.

# తెర

మంచి మూవీస్ చేద్దాం డార్లింగ్ అని ఎస్ కేఎన్ గతం లోనే చెప్పేవారు. ఆయన చెప్పినట్లే మంచి మూవీస్ చేస్తున్నారు. హీరో కిరణ్ అబ్బవరం

## 'చెన్నై లవ్ స్టోరీ' సక్సెస్ పక్కా



'చెన్నై లవ్ స్టోరీ' కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ బర్త్ డే సెలబ్రేషన్స్ కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ బర్త్ డే సెలబ్రేషన్స్ ఈ రోజు హైదరాబాద్ ఎఫ్ ఎన్ సీసీలో చెన్నై లవ్ స్టోరీ మూవీ టీమ్ సమక్షంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హీరో కిరణ్ అబ్బవరం, ప్రొడ్యూసర్, డైరెక్టర్ సాయి రాజేష్, నిర్మాత ధీరజ్ మొగిలి నేని, డైరెక్టర్ రవి నంబూరి, హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ తదితరులు పాల్గొన్నారు. ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ మా మిత్రుడు ఎస్ కే ఎన్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపు కోవాలి. ఏడాదికి రెండు చిత్రాలు నిర్మించాలి. హీరోయిన్ శ్రీ గౌరి ప్రియ మాట్లాడుతూ ఎస్ కేఎన్ ఇలాగే ప్రతి పుట్టినరోజు హ్యాపీగా జరుపు కోవాలి. మరెన్నో మంచి చిత్రాలు నిర్మించాలి. డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ నా మిత్రుడు ఎస్ కేఎన్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు. ఈ రోజు ఆయన బర్త్ డే సెలబ్రేషన్స్ జరుగుతున్నాయి. హీరో అరుణ్ ఆదిత్ మాట్లాడు తూ మనం మాట్లాడుతూ ఎస్ కేఎన్ ప్రతి బర్త్ డే ను ఇలాగే గ్రాండ్ జరుపుకోవాలి. ఆయన నుంచి మరిన్ని సక్సెస్ ఫుల్ మూవీస్ రావాలి. కల్ట్ ప్రొడ్యూసర్ ఎస్ కేఎన్ మాట్లాడుతూ నేను జర్నలిస్ట్‌గా కెరీర్ ప్రారంభించా. పీఆర్‌ఓగా పనిచేశా. పాత్రికేయ మిత్రుల్లో ఒకరిగా మీ స్నేహాన్ని పొందా. ఇప్పుడు ప్రొడ్యూసర్‌గా ఈ వేదిక మీద నిలబడ్డా. ఈ జర్నీలో ప్రతి సందర్భంలో జర్నలిస్ట్ మిత్రులు నా తోడుగా ఉన్నారు. మీరు లేకుండా నా సక్సెస్ లేదు. బేబి కల్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్న మూడేళ్ల తర్వాత ఇప్పుడు చెన్నై లవ్ స్టోరీ అనే క్లాసిక్ బ్లాక్ బస్టర్ తో మీ ముందుకు రాబోతున్నాం. అన్నారు.

## 'మారెమ్మ' : సాంగ్ లాంచ్




మాధవ్, దీపా బాల, మంచాల నాగరాజ్, మయూర్‌రెడ్డి బండారు, మోక్ష ఆర్ట్స్ 'మారెమ్మ' మారి సాంగ్ లాంచ్ మాస్ మహారాజా రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమా రుడు మాధవ్ విలేజ్ యాక్షన్‌డ్రామా 'మారెమ్మ'తో హీరోగా బిగ్ స్క్రీన్ పై అడుగుపెడుతున్నారు. ఈ చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మయూర్ రెడ్డి బండారు మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మారెమ్మ' ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్, ఫస్ట్ సింగిల్ బబావ బావ' సాంగ్‌కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సాంగ్ లాంచ్ ఈవెంట్ లో హీరో మాధవ్ మాట్లాడుతూ... మీడియా మిత్రులందరికీ చాలా థాంక్స్. సినిమా మొత్తం రెడీ అయిపోయింది. ఈ నెలాఖరులో విడుదల చేయాలని అనుకుంటున్నాం. నిర్మాత మయూర్‌రెడ్డి బండారు మాట్లాడుతూ.. ఈ పాట మీ అందరికీ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా తెలంగాణ నేటివిటీ, తెలంగాణ సంస్కృతి నేపథ్యంలో తెరకెక్కింది. నాగరాజు ఈ కథ చెప్పగానే మా ఊరి నేపథ్యం మొత్తం నాకు గుర్తొచ్చింది. హీరోయిన్ దీపా బాలు మాట్లాడుతూ.. మా సినిమా టీజర్‌కు, అలాగే 'బావ బావ' పాటకు మీరుటచాలా మంచి సపోర్ట్ ఇచ్చారు. దర్శకుడు మంచాల నాగరాజు మాట్లాడుతూ.. ఈ సినిమాఫస్ట్ కాపీ రెడీ అయ్యింది. విడుదలకు సిద్ధంగా ఉన్నాం. తెలుగులో ఇది చాలా కొత్త స్క్రీన్‌ప్లేతో ఉండే సినిమా. మారి' పాటలో తమోగ్న, సర్కార్ ఇద్దరూ చాలా బ్యూటిఫుల్‌గా చేశారు.

## 'లెనిన్' 10న గ్రాండ్‌గా విడుదల



లెనిన్‌ను నిజాయితీగా చేశాం.. మా కంటెంట్ మాట్లాడుతుంది రిలీజ్ ప్రెస్ మీట్‌లో అఖిల్ అక్కినేని అఖిల్ అక్కినేని, భాగ్యశ్రీ బోర్సే జంటగా అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో మనం ఎంటర్‌ప్రైజెస్ ఎల్ఎల్‌పి, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై అక్కినేని నాగార్జున, సూర్యదేవర నాగ వంశీ నిర్మించిన చిత్రం 'లెనిన్'. ఈ సినిమాకి మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహించారు. ఈ మూవీ జూలై 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. కింగ్ నాగార్జున మాట్లాడుతూ నందు ఈ కథ శ్రీరామపురంలో జరుగుతుందని చెప్పగానే నాకు మా నాన్న గుర్తొచ్చారు. నందు ఈ కథను అద్భుతంగా రాశారు. డైలాగ్స్ గొప్పగా ఉంటాయి. నందు తన సొంతూరు శ్రీరామపురంకి అఖిల్‌ను తీసుకు వెళ్లాడు. నందు ఇంట్లో అఖిల్‌ను సొంత బిడ్డలా చూసుకున్నారు.`లెనిన్ కథలో ఉండే పెయిన్‌ని అఖిల్ తన జీవితంలోనూ ఎదుర్కొన్నాడు. హీరో అఖిల్ అక్కినేని మాట్లాడుతూ .. మన మూలాలకు, తెలుగు ప్రేక్షకుల మూలాలకు దగ్గరగా ఉండేలా లెనిన్ కథ ఉంటుంది. 'లెనిన్'ను కమర్షియల్ లెక్కల్లోంచి చూడలేదు. ఈ స్క్రిప్ట్‌ని నేను ఎక్కువగా గౌరవించాను. మేం నిజాయితీగా కష్టపడ్డాం. కథ విన్న వెంటనే సినిమాని ఒప్పుకున్నాను. . నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ .. లెనిన్ సినిమాలో అఖిల్ కొత్తగా, ఇది వరకెన్నడూ కనిపించనట్టుగా కనిపిస్తారు. అదే మా మూవీకి ప్లస్ పాయింట్. జూలై 10న వస్తున్నాం.. కొడుతున్నాం అని నాగార్జున చెప్పినట్టే జరుగుతుంది. మంచి చిత్రం చేశామని గర్వంగా చెప్పగలను. అఖిల్ ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. భాగ్యశ్రీ అద్భుతంగా నటించారు. దర్శకుడు మురళి కిషోర్ అబ్బూరు మాట్లాడుతూ .. అఖిల్‌కి కథ చెప్పిన వెంటనే నచ్చిందని అన్నారు. మీకు ఏం కావాలన్నా నేను ఇస్తాను, చేస్తాను అని అఖిల్ అండగా నిల్చున్నారు. నాకు అవసరం వస్తే.. రాత్రి రెండు గంటలకు అఖిల్ ఫోన్ చేసి భరోసానిచ్చారు. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ మాట్లాడుతూ .. అఖిల్‌ది, నాది కేవలం సినిమా బంధం మాత్రమే కాదు. బయటకు కనిపించేంత సాఫ్ట్ కాదు (నవ్వుతూ). బాల్ కొడితే స్టేడియం బయట ఉన్న కార్ల అద్దాలు పగులుతుంటాయి. అఖిల్ గుండెల్లో ల్యాండ్ మైన్ ఉంటుంది.హీరోయిన్ భాగ్యశ్రీ భోర్సే మాట్లాడుతూ. నాకు ఎలాంటి సినీ నేపథ్యం లేదు. ఇలాంటి మంచి ఇండస్ట్రీలో మంచి పాత్రలు ఇస్తున్న దర్శక, నిర్మాతలకు థాంక్స్. భారతి పాత్ర నా మనసుకు ఎంతో దగ్గరైంది. నందు సార్ గారు మంచి కథను రాశారు. ఇలాంటి ఓ గొప్ప పాత్రను నాకు ఇచ్చిన నందుకి థాంక్స్.

## 'హృదయం మురళి' రిలేట్ అయ్యే సినిమా




అథర్వా, ప్రీతి ముకుందన్, కయదూ ప్రధాన పాత్రల్లో ఆకాష్ బాస్కరన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం 'హృదయం మురళి'. ఫహద్ ఫాజిల్ కీలక పాత్ర పోషించారు. అలాగే స్టార్ కంపోజర్ థమన్ ఎస్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించడంతో పాటు కీలక పాత్రలో నటించారు. మైత్రీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఈ చిత్రం జూలై 10న తెలుగులో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రెస్ మీట్‌లో హీరో అథర్వా మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు చూపించే ఆదరణ చాలా అద్భుతం. నా గత చిత్రాలకు ఎంతో ప్రేమను అందించారు. 'హృదయం మురళి'. స్పెషల్ సినిమా. ఈ సినిమా కోసం రెండేళ్లు కష్టపడి పనిచేశాం. ప్రీతి ముకుందన్ మాట్లాడుతూ.. 'హృదయం మురళి' సినిమా జూలై 10న థియేటర్లలో విడుదల అవుతోంది. అందరూ తప్పకుండా థియేటర్లకు వచ్చి చూడండి. ఇది హృదయాన్ని హత్తుకునే ప్రేమకథ. ఈ సినిమాలో మ్యూజిక్ చాలా బాగుంటుంది. సెల్వన్ మాట్లాడుతూ.. 'డ్యూడ్' సినిమాలో నేను చేసిన పాత్రను తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. మైత్రి శశి మాట్లాడుతూ.. ఈ సినిమాను మేము డిస్ట్రిబ్యూట్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్, పాటలు చాలా బాగున్నాయి. గతంలో వచ్చిన 'హృదయం' ఎంత పెద్ద బ్లాక్‌బస్టర్ అయిందో, 'హృదయం మురళి' కూడా అంత పెద్ద విజయం సాధిస్తుందని నమ్ముతున్నాం.

9-7Pg8:9-7Pg8.qxd 7/8/2026 11:02 PM Page 1



# మళ్లీ ఇండొనేసియాకు వస్తా



## మూడేళ్లలో ప్రంబనన్ ఆలయ పునరుద్ధరణకు ప్రధాని మోడీ హామీ

### అధ్యక్షునితో కలిసి ఒకే వాహనంలో ఆలయానికి మోడీ

**జకార్తా,జులై 8:** ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో కోరిన మేరకు 2029 నాటికి ప్రంబనన్ ఆలయం పునరుద్ధరణ పనులను పూర్తి చేస్తామని తాను హామీ ఇచ్చానని, పనులు పూర్తయ్యాక ఆ వేడుకల్లో పాల్గొనేందుకు మరోసారి ఇండోనేషియాను సందర్శిస్తానని ప్రధాని నరేంద్ర మోడీ పకటించారు. ఇండోనేషియాలోని యోగ్య కర్తలో బుధవారం జరిగిన ప్రంబనన్ ఆలయ పునరుద్ధరణ ప్రాజెక్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోడీ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటోతో కలిసి పాల్గొన్నారు. ఆలయానికి ప్రధాని బసచేసిన ప్రాంతంనుంచి ఒకే వాహనంలో ఇరువురు కలిసి వెళ్లారు. ప్రంబనన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి అధికారులతో మోడీ మాట్లాడారు. ఈ సందర్భంగా భక్తులు ఓం నమః శివాయ నినాదాలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించారు. పునరుద్ధరణ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ, ఈ పనులను 2029లోపు పూర్తి చేయాలని అధ్యక్షుడు నన్ను మాట ఇప్పించారు. పునరుద్ధరణ పూర్తైన తర్వాత తప్పకుండా మళ్లీ ఇక్కడికి వచ్చి మీ అందరితో కలిసి ఈ చారిత్రక సందర్భాన్ని జరుపుకుంటానని ప్రధాని తెలిపారు. భారత్-ఇండోనేషియా మధ్య ఉన్న సాంస్కృతిక బంధాన్ని ప్రస్తావిస్తూ, సాంస్కృతిక వారసత్వమే మన రెండు దేశాలను బలంగా కలుపుతోంది.

ఈ వారసత్వాన్ని ఎంతో శ్రద్ధగా పరిరక్షించిన ఇండోనేషియా ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలని పేర్కొన్నారు. తనకు పరమశివుడితో ప్రత్యేక అనుబంధం ఉందని మోడీ చెప్పారు. నేను గుజరాత్‌లోని వాద్‌నగర్‌లో జన్మిం చాను. అక్కడి హటకేశ్వర్ మహాదేవ్ ప్రసిద్ధ పుణ్య క్షేత్రం. గుజరాత్‌లోనే ఉన్న సోమనాథ్ దేవాలయం ద్వాదశ జ్యోతిర్లింగాల్లో తొలి క్షేత్రం. దాని అభివృద్ధి బాధ్యతను నేను ప్రత్యక్షంగా నిర్వహిస్తున్నాను. నా పార్లమెంట్ నియోజకవర్గం కాశీ విశ్వనాథ ఆలయం ఉన్న వారణాసి. కాశీ విశ్వనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ నాపై ఉంటాయి. కేదార్‌నాథ్ దేవాలయం పునర్నిర్మాణం, మహాకాళేశ్వర్ ఆలయం అభివృద్ధి, ఇప్పుడు ప్రంబనన్ ఆలయ పునరుద్ధరణ వంటి సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కైలాస్ మానససరోవర్ యాత్రలోనూ, ఇండోనేషియాలోని ప్రంబనన్ ఆలయంలోనూ వినిపించేది ఒకటే మహామృత్యుంజయ మంత్రోచ్చారణ అని ప్రధాని పేర్కొన్నారు. అక్కడా, ఇక్కడా ఓం నమః శివాయ నినాదాలు మార్మోగడం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందని చెప్పారు.

ఆగ్నేయాసియాలో భారతీయ సాంస్కృతిక వారసత్వానికి ప్రంబనన్ ఆలయం రెండో అతిపెద్ద గుర్తింపుగా నిలిచిందని మోడీ అన్నారు. ఈ ఆలయంలో పరమశివుడు, దుర్గాదేవి, శ్రీ గణేశుడి విగ్రహాలు ఉన్నాయని, శతాబ్దాలుగా భక్తిశ్రద్ధలతో ఇక్కడ పూజలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ ఆలయంలో సంప్రదాయబద్ధంగా పూజలు చేసే అవకాశం తనకు లభించడం జీవితంలో అత్యంత ఆధ్యాత్మిక క్షణాల్లో ఒకటిగా భావిస్తున్నానని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ఈ ఆలయాన్ని భవిష్యత్తులో మరింత మంది భారతీయులు సందర్శిస్తారనే విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.



## బద్రీనాథ్ ఆలయంలోనూ విరాళాల చోరీలు

### దేవస్థాన కమిటీ ఉద్యోగి సస్పెన్షన్

**డెహ్రాడూన్,జులై 8:** ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ధామ్‌లో భక్తుల విరాళాల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు ప్రారంభమైన నేపథ్యంలో బద్రీనాథ్‌కేదార్‌నాథ్ దేవస్థాన కమిటీకి చెందిన ఓ ఉద్యోగిని సస్పెండ్‌చేశారు. మంగళవారం నలుగురు సభ్యులతో కూడిన విచారణ కమిటీ దర్యాప్తు ప్రారంభించిన అనంతరం ఈ చర్య తీసుకున్నారు. బద్రీనాథ్‌కేదార్‌నాథ్ దేవస్థాన కమిటీ ఉత్తరాఖండ్‌లోని బద్రీనాథ్ ఆలయంతో పాటు ఇతర దేవాలయాల నిర్వహణ బాధ్యతలు చేపట్టే చట్టబద్ధ సంస్థ. దేవస్థాన కమిటీ ఛైర్మన్ హేమంత్ ద్వివేది మాట్లాడుతూ, ప్రాథమిక విచారణలో అక్రమాలకు సంబంధించిన ప్రాథమిక ఆధారాలు లభించడంతో కమిటీ ప్రైవేట్ సెక్రటరీగాపనిచేస్తున్న ప్రమోద్ నౌటియాల్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి ఆదేశాల మేరకు ఉత్తరాఖండ్ ప్రభుత్వం కూడా ప్రత్యేక దర్యాప్తు కమిటీని ఏర్పాటు చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, ఈ కమిటీ 15 రోజుల్లోగా తన విచారణ నివేదికతో పాటు సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనుంది. దేవస్థాన కమిటీలో అవినీతికి ఏమాత్రం తావులేదని హేమంత్‌ద్వివేది స్పష్టం చేశారు. దర్యాప్తులో ఎవరైనా ఉద్యోగి తప్పిదానికి పాల్పడినట్లు తేలితే వారిపై శాఖాపరమైన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు కూడా కఠినంగా తీసుకుంటామని హెచ్చరించారు. బద్రీనాథ్ ధామ్‌లో భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపులో అక్రమాలు జరిగాయంటూ సామాజిక మాధ్యమాల్లో ఆరోపణలు వెలువడిన తర్వాత ఈ విషయం ప్రాధాన్యం సంతరించుకుంది. అనంతరం భైరవ్ సేన అనే సంస్థ ఫిర్యాదు చేస్తూ సమగ్ర విచారణ జరిపి, ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్ చేసింది. దీంతో గత వారం బీకేటీసీ నలుగురు సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. సిసిటివి ఫుటేజీలు, సంబంధిత ఉద్యోగుల వాంగ్మూలాలు, ఇతర ఆధారాలను పరిశీలిస్తూ కమిటీ దర్యాప్తు ప్రారంభించింది. ఇదేసమయంలో అయోధ్య రామమందిరంలో విరాళాల దుర్వినియోగం ఆరోపణలు వెలుగు చూసిన నేపథ్యంలో, బద్రీనాథ్ ధామ్‌లోకూడా ఇలాంటి ఆరోపణలు రావడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఈ ఘటనను ప్రస్తావిస్తూ రాష్ట్రంలోని పుష్కర్ సింగ్ ధామి ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. ఉత్తరాఖండ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గణేష్ గోడియాల్ ఈ వ్యవహారంపై న్యాయ విచారణ లేదా రాష్ట్ర శాసనసభ సంయుక్త కమిటీతో సమగ్ర దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.



## పూరీ రథయాత్రకు 12 వేల మంది పోలీసులతో భద్రత: డిజిపి

**భువనేశ్వర్, జులై 8:** ప్రపంచ ప్రఖ్యాత పూరీ జగన్నాథ రథయాత్ర ఉత్సవాలకు ఒడిశా పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే ఈ తొమ్మిది రోజుల వేడుకను సురక్షితంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించేందుకు భూమి, జల, గగన మార్గాల్లో సమగ్ర భద్రతా కార్యాచరణను రూపొందించారు. ప్రధానంగా జనసమ్మర్ధ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర పరిస్థితులకు వేగవంతమైన స్పందన వంటి అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. గగనతల నిఘా కోసం డ్రోన్లు, యాంటీడ్రోన్ వ్యవస్థలను వినియోగించనున్నారు. సముద్ర మార్గ భద్రతను మరింత బలోపేతం చేయడానికి భారత నౌకాదళం, భారత తీర రక్షక దళం (కోస్ట్ గార్డ్), ఒడిశా పోలీసుల మెరైన్ స్టేషన్ సంయుక్తంగా సముద్రంలో గస్తీ నిర్వహించనున్నాయి. నౌకల్లో క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు సిద్ధంగా ఉండనున్నాయి. రథయాత్ర భద్రతా ఏర్పాట్లపై మంగళవారం జరిగిన సమన్వయ సమావేశంలో ఈ కార్యాచరణ ప్రణాళికను ఒడిశా పోలీసులు వెల్లడించారు. ఒడిశా డిజిపి వై.బీ. ఖురానియా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీఆర్‌పీఎఫ్, బీఎస్‌ఎఫ్, రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్, భారత తీర రక్షక దళం తదితర కీలక భద్రతా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. రథయాత్ర సందర్భంగా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు, ఎన్‌ఎస్‌జీ బృందాలు, ఎన్‌ఎస్‌జీ క్విక్ రెస్పాన్స్ టీమ్‌ల మోహరింపుపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యప్రాంతాల్లో యాంటీసబోటాజ్ తనిఖీలను మరింత కఠినతరం చేయనున్నారు. బాంబు నిర్వీర్య దళాలు, స్నిఫర్ డాగ్ బృందాలను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. పూరీ నగరంలో నేరాల నియంత్రణ కోసం అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని ఖురానియా ఆదేశించారు.

# ఎల్‌నినో కట్టడికి ప్రత్యేక కార్యాచరణ




### జూన్‌లో వర్షపాతం 33% లోటు నమోదు

### జులైలో మెరుగుపడ్డ రుతుపవనాల ప్రభావం

### ఖరీఫ్ పంటల సాగు తగ్గిన మాట వాస్తవమే

### - కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**న్యూఢిల్లీ, జులై 8:** ఎల్‌నినో ప్రభావంపై ప్రభుత్వం నిశితంగా దృష్టి సారిస్తోందని, దీనిని పర్యవేక్షించేందుకు విస్తృతమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేశామని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఈ జులై నెలలో వర్షపాతం మరింత మెరుగుపడుతుందని, తద్వారా ఖరీఫ్ విత్తన వేయం ప్రక్రియ వేగవంతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో, కేంద్రం సమగ్ర సన్నద్ధత, స్పష్టమైన వ్యూహం, క్షేత్రస్థాయిలో బలమైన చర్యలతో ఈ పరిస్థితిని ఎదుర్కొం టోందని ఆయన చెప్పారు. "సవాళ్లు ఉన్నప్పటికీ, వాటి ప్రభావాన్ని తగ్గించేందుకు మొత్తం వ్యవస్థను ముందుగానే అప్రమత్తం చేసి, చురుకుగా పని చేసేలా చర్యలు తీసుకున్నాము" అని బుధవారం మీడియా సమావేశంలో మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరించారు. జూన్ నెలలో 33 శాతం వర్షపాతం లోటు నమోదైనప్పటికీ, జులైలో రుతుపవనాల పరిస్థితి మెరుగుపడిందని, దీనివల్ల మొత్తం లోటు 24 శాతానికి తగ్గిందని చౌహాన్ తెలిపారు.

ఇదే సమయంలో, దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల మంచి వర్షాలు కురవడంతో, వర్షపాతం లోటు ఉన్న జిల్లాల సంఖ్య 262 నుండి 178కి తగ్గింది. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, కర్ణాటక, బీహార్, జార్ఖండ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పంజాబ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లోని పరిస్థితులను ప్రభుత్వం నిశితంగా పర్యవేక్షిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 350.85 లక్షల హెక్టార్లలో ఖరీఫ్ విత్తన వేయం పూర్తయింది. ఇది గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే సుమారు 91.95 లక్షల హెక్టార్లు తక్కువ. రుతుపవనాలు ఆలస్యంగా రావడం వల్ల ముఖ్యంగా సోయాబీన్, పత్తి పంటల విత్తన వేయంపై ప్రభావం పడిందని మంత్రి పేర్కొన్నారు. "అయితే, వర్షాలు ఆలస్యం కావడం వల్ల కలిగే ప్రభావాన్ని తగ్గించేందుకు, తక్కువ కాలంలో పండే, తక్కువ నీరు అవసరమయ్యే మొక్కజొన్న, సజ్జలు (బాజ్రా), పెసలు (మూంగ్) వంటి పంట లను సాగు చేయాలని రైతులకు సూచించాము" అని కేంద్ర మంత్రి చౌహాన్ చెప్పారు.

ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐసిఎఆర్) సహకారంతో, ప్రభావితమయ్యే అవకాశం ఉన్న జిల్లాల కోసం అత్యవసర ప్రణాళికలను రూపొందించి, వాటిని ముందుగానే రాష్ట్ర ప్రభుత్వాలకు అందించామని తెలిపారు. జూన్‌లో నిర్వహించిన 'ఖేత్ బచావో అభియాన్'లో భాగంగా దేశవ్యాప్తంగా 1.24 లక్షలకు పైగా కార్యక్రమాలను నిర్వహించి, 80 లక్షల మందికి పైగా రైతులకు నేరుగా అవగాహన కల్పించారు. అంతేకాకుండా, ఏ పరిస్థితుల్లోనైనా విత్తనాల లభ్యతకు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం సుమారు 1.75 లక్షల క్వింటాళ్ల జాతీయ విత్తన నిల్వను సిద్ధంగా ఉంచినట్లు కేంద్ర మంత్రి చౌహాన్

## చైనాలో భారీ వర్షాలు, వరదల బీభత్సం

### 21 మంది మృతి, లక్షలాది మంది ప్రభావితం

**లియులాన్ (చైనా), జూలై 8:** చైనాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదలు తీవ్ర విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. వరదల కారణంగా ఇప్పటివరకు 21 మంది మృతిచెందగా, పలువురు గల్లంతయ్యారు. భారీ వర్షాల కారణంగా డజన్ల కొద్దీ నదులు పొంగిపొర్లడంతో పాటు ఒక జలాశయ ఆనకట్ట కూడా తెగిపోయింది. రానున్న రోజుల్లో మరింత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ వారం దక్షిణ, మధ్య చైనా ప్రాంతాలను తీవ్ర వాతావరణ పరిస్థితులు అతలాకుతలం చేశాయి. ఇదే సమయంలో మరో సూపర్ తుఫాను తూర్పు చైనా ప్రావిన్సుల వైపు దూసుకొస్తుండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దక్షిణ చైనాలోని గ్వాంగ్సీ ప్రాంతంలో మేసాక్ తుఫాను ప్రభావంతో కురిసిన కుండపోత వర్షాలు, వరదల కారణంగా ఆరుగురు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదకర పరిస్థితుల నేపథ్యంలో కనీసం 1.30 లక్షల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. గ్వాంగ్సీతో పాటు పొరుగు గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో కూడా మరింత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ అధికారులు హెచ్చరించారు. భారీ వర్షాల కారణంగా గ్వాంగ్సీలో 40 నదులు, జలమార్గాలు ప్రమాద స్థాయిని దాటి ఉప్పొంగాయి. వేగంగా ప్రవహించిన బురద నీరు నదీ తీరాలను ఛేదించి, సుమారు 5,260 హెక్టార్ల వ్యవసాయ భూమి దెబ్బతిన్నట్లు ప్రభుత్వ మీడియా వెల్లడించింది.



## భూటాన్ నకిలీ శరణార్థుల కేసు:

### నేపాల్ మాజీ హోం మంత్రులు సహా 23 మంది దోషులుగా కోర్టు తీర్పు

**ఖాట్మండు, జూలై 8:** నకిలీ భూటానీస్ శరణార్థుల కుంభకోణంలో నేపాల్‌కు చెందిన ఇద్దరు మాజీ మంత్రులు సహా మొత్తం 23 మందిని ఖాట్మండు జిల్లా కోర్టు దోషులుగా తేల్చింది. దేశానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినట్లు కోర్టు నిర్ధారించింది. కోర్టు తీర్పు ప్రకారం మాజీ మంత్రి టాప్ బహదూర్ రాయమాఝి, మాజీ హోం మంత్రి బాల్ కృష్ణ ఖండ్తో పాటు మరో 21 మంది నిందితులు దోషులుగా తేలారు. ఈ కేసులో మూడేళ్ల క్రితం మొత్తం 30 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కోర్టు విడుదల చేసిన తీర్పు ప్రకారం, నిందితులు నేపాల్ పౌరులను భూటానీస్ శరణార్థులుగా తప్పుడు గుర్తింపుతో చూపించి అమెరికాకు పంపిస్తామని నమ్మబలికి భారీ మొత్తంలో డబ్బు వసూలు చేసిన కుట్రలో పాల్గొన్నట్లు రుజువైంది. ఈ కేసులో మాజీ హోంకార్యదర్శి టెక్ నారాయణ్ పాండే, మాజీ విదేశాంగ మంత్రి సుజాతా కొయిరాలా మాజీ సహాయకుడు కేశవ్ ప్రసాద్ దులాల్ కూడా దేశానికి వ్యతిరేక నేరాలకు పాల్పడినట్లు కోర్టు తేల్చింది.

## భారీ వర్షాలకు సూరత్ పోద్దార్ ఆర్కేడ్‌లో వరదనీరు



### రూ.150 కోట్ల నష్టం అంచనా

**సూరత్,జులై 8:** సూరత్‌లో కురిసిన భారీ వర్షాలతో ప్రముఖ వాణిజ్య సముదాయం పొద్దార్ ఆర్కేడ్ పూర్తిగా జలమయమైంది. రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు మార్కెట్‌లోని అనేక దుకాణాల్లో ఇంకా నీరు నిలిచిఉంది. ఈ ఘటనలో రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు ఆస్తి నష్టం సంభవించిందని వ్యాపారులు ఆరోపించారు. అలాగే పరిస్థితిని అదుపు చేయడంలో మున్సిపల్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని మండిపడ్డారు. అకస్మాత్తుగా భారీ వర్షం కురవడంతో కేవలం అరగంట వ్యవధిలోనే గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం నీటిలో మునిగిపోయింది. అనంతరం మొదటి అంతస్తులో సగం వరకు వరదనీరు చేరడంతో దుకాణాలను మూసివేసే అవకాశం కూడా లేకుండా ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు పరుగులు తీయాల్సి వచ్చిందని వారు తెలిపారు. మెట్రో నిర్మాణ పనులకోసం రహదారికి ఇరువైపులా ఏర్పాటుచేసిన బ్యారికేడ్లు వర్షపు నీటి సహజ ప్రవా హానికి అడ్డంకిగా మారాయని వ్యాపారులు ఆరోపిం చారు. దీంతో వర్షపు నీరు డ్రైనేజీ వ్యవస్థలోకి వెళ్లకుండా నేరుగా ఆర్కేడ్ బేస్‌మెంట్‌లోకి చేరి మొత్తం మార్కెట్‌ను ముంచెత్తిందన్నారు. బేస్ మెంట్‌లో తగిన నీటిపారుదల వ్యవస్థ లేకపోవడం పరిస్థితిని మరింత దిగజార్చిందని పేర్కొన్నారు. నీటిని తొలగించేందుకు తొలుత ఏర్పాటు చేసిన ఒకే ఒక్క మోటార్ పంపు భారీ నీటి ప్రవాహాన్ని తట్టుకోలేక పనిచేయకుండా పోయిందని, దీంతో మార్కెట్ మొత్తం నీటితో నిండిపోయిందని వ్యాపా రులుతెలిపారు. సూరత్‌లో మొబైల్ ఫోన్ల విక్రయా లకు ప్రధాన కేంద్రంగా పేరుగాంచిన పొద్దార్ ఆర్కేడ్‌లో వేల సంఖ్యలో మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రా నిక్ పరికరాలు, మొబైల్ యాక్సెసరీస్ నీటిలో మునిగి దెబ్బతిన్నాయని వ్యాపారులు తెలిపారు. ఒక్కో దుకాణానికి రూ.30 లక్షల నుంచి రూ.50 లక్షలవరకు నష్టం వాటిల్లిందని, మొత్తం మార్కెట్‌కు రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు నష్టం జరిగి ఉండొచ్చని అంచనా వేశారు.

**పుణెలో భవనం కూలి విషాదం..**

మహారాష్ట్రలోని పుణె జిల్లాలో బుధవారం భారీ ప్రమాదం చోటుచేసుకుంది. పింప్రిచించ్వాడ్ పరిధిలోని మోషి ప్రాంతంలో ఓ భవనం కూలిపోవడంతో కనీసం 14 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. పింప్రిచించ్వాడ్ మేయర్ రవి లాంగ్డే వివరాల ప్రకారం ప్రమాదం జరిగిన సమయంలో కార్యాలయంలో మొత్తం 16 మంది సిబ్బంది భోజనం చేస్తున్నారు. వారిలో ఇద్దరు సురక్షితంగా బయటపడగా, మిగిలిన వారిని రక్షించేందుకు అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, విపత్తు నిర్వహణ బృందాలు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాయి. గత కొన్ని రోజులుగా నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీటి మట్టాలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయని మేయర్ తెలిపారు. వర్షపు నీటితో పేరుకుపోయిన భారీ చెత్త, వ్యర్థాల గుట్ట ఒక్కసారిగా కార్యాలయ భవనంపై కూలిపోవడంతో కాంక్రీట్ స్లాబ్ కూలి ఈ ప్రమాదం సంభవించినట్లు వివరించారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ, పోలీసు శాఖ, విపత్తు నిర్వహణ అధికారులు, స్థానిక పరిపాలన సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. శిథిలాలను తొలగిస్తూ లోపల చిక్కుకున్న వారిని గుర్తించే ప్రయత్నాలు కొనసాగుతున్నాయి.

# ఢిల్లీలో పెట్రోల్ బాంబు దాడుల కుట్ర భగ్నం

### ఆరుగురు అనుమానితుల అరెస్ట్

**న్యూఢిల్లీ,జులై 8:** దేశ రాజధాని ఢిల్లీలో కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని పెట్రోల్ బాంబులతో దాడులు చేయాలనే కుట్రను ఢిల్లీ పోలీసుల స్పెషల్ సెల్ భగ్నం చేసింది. ఈ కేసులో ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాల నుంచి ఆరుగురు అనుమానితులను బుధవారం అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. వీరిని విచారించగా, పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్‌ఐ హ్యాండ్లర్‌గా ఆరోపణలు ఎదుర్కొంటున్న షెహజాద్ భట్టి ఆదేశాల మేరకు ఈ కుట్ర పన్నినట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడయింది. దర్యాప్తు సంస్థల సమాచారం ప్రకారం, నిందితులు ఢిల్లీలోని పలు అత్యంత భద్రతా ప్రాంతాలు, రద్దీ ప్రదేశాలను ముందుగానే పరిశీలించినట్లు గుర్తించారు. సివిల్ లైన్స్‌లోని న్యూ పోలీస్ లైన్స్, ఆనంద్ విహార్ అంతర్రాష్ట్ర బస్ టెర్మినల్, ఒక రైల్వే స్టేషన్‌తో పాటు పలు రద్దీ మార్కెట్ ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. నిందితుల మొబైల్ ఫోన్లలో ఈ ప్రాంతాలకు సంబంధించిన వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ వీడియోలను నిషేధిత మెసేజింగ్ యాప్ ద్వారా షెహజాద్ భట్టికి పంపినట్లు గుర్తించినట్లు తెలిపారు. భట్టి మరియు నిందితుల మధ్య జరిగిన సోషల్ మీడియా చాట్‌లను కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జూన్ చివరి వారంలో భట్టి మరియు ప్రధాన నిందితుల్లో ఒకరైన దానిష్ అలియాస్ చంద్ మియాన్ మధ్య జరిగిన సంభాషణలు వెలుగులోకి వచ్చాయి. అందులో "మెటీరియల్" సాయంత్రానికి అందుతుందని, దానిని స్వీకరించి భద్రంగా ఉంచాలని, తదుపరి ఆదేశాల కోసం వేచి ఉండాలని భట్టి సూచించినట్లు అధికారులు చెబుతున్నారు. దర్యాప్తు ప్రకారం, "మెటీరియల్" అంటే ఢిల్లీలో పెట్రోల్ బాంబు దాడులు నిర్వహించేందుకు ఉపయోగించాల్సిన వస్తువులని భావిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసు దర్యాప్తులో భాగంగా రాజ్‌ఘాట్ వెనుకనున్న విజయ్ ఘాట్ ప్రాంతం నుంచి పెట్రోల్ బాంబులను స్పెషల్ సెల్ స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన ఆరుగురు నిందితులు భట్టి ఆధ్వర్యంలో పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌కు చెందిన కనీసం మరో పది మందితో కూడా సంబంధాలు కొనసాగించినట్లు గుర్తించారు.

# సంక్షిప్త వార్తలు

## ముంబై విమానాశ్రయంలో తప్పిన పెను ప్రమాదం



**ముంబై, జులై 8:** ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలోని ఒకే రన్‌వేపై రెండు ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానాలు ఎదురుపడ్డాయి. ముంబైలోని ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఎటిసి) సకాలంలో స్పందించడం వల్ల ఒక పెద్ద ప్రమాదం తప్పింది. మంగళవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో, ఢిల్లీ వెళ్లే ఎయిర్ ఇండియా విమానం ఎఐ 816 టేకాఫ్ కోసం సిద్ధమవుతుండగా, అదే రన్‌వేపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం ఆగి ఉండటంతో ఈ సంఘటన జరిగింది. ఎటిసి తక్షణ సూచనల మేరకు, సిబ్బంది టేకాఫ్ ప్రయత్నాన్ని విరమించుకున్నారు, దీంతో రెండు విమానాలు ఢీకొనకుండా నివారించబడ్డాయి. ముంబై విమానాశ్రయంలో జరిగిన ఈ సంఘటనను ధ్రువీకరిస్తూ, ఎయిర్ ఇండియా ప్రతినిధి మాట్లాడుతూ, ఎటిసి సత్వర జోక్యం వల్ల ఒక పెద్ద ప్రమాదం తప్పిందని పేర్కొన్నారు.

## నిజ్జర్ హత్యతో భారత్‌కు సంబంధం లేదు: కెనడా

**న్యూఢిల్లీ, జులై 8:** 2023లో జరిగిన కెనడా పౌరుడు, ఖలిస్తానీ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యతో భారత ప్రభుత్వ అధికారులకు సంబంధం ఉందని చెప్పడానికి ఎటువంటి ఆధారాలు లేవని కెనడా పోలీసులు బుధవారం తెలిపారు. భారత ఏజెంట్లకు, నిజ్జర్ హత్యకు మధ్య 'సంభావ్య సంబంధం' ఉందన్న విశ్వసనీయ ఆరోపణలపై భద్రతా సంస్థలు దర్యాప్తు చేస్తున్నాయని మాజీ ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించిన దాదాపు మూడేళ్ల తర్వాత ఈ ప్రకటన వెలువడింది. నిజ్జర్ హత్యకు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ బాధ్యుడని అమెరికా న్యాయ శాఖ తాజాగా వెల్లడించిన అభియోగపత్రాలు గుర్తించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

## బ్యాంకిపూర్ నుంచి బిజెపి అభ్యర్థిగా అభిషేక్ కుమార్

**న్యూఢిల్లీ:** బీహార్‌లో ప్రతిష్ఠాత్మకంగా మారిన బ్యాంకిపూర్ అసెంబ్లీ ఉపఎన్నికకు భారతీయ జనతా పార్టీ తొలి సారి ఎన్నికల బరిలోకి దిగుతున్న అభిషేక్ కుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. దీంతో జన సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిషోర్, రాష్ట్రీయ జనతా దళ్ నేత రేఖా గుప్తా, బిజెపి అభ్యర్థి అభిషేక్ కుమార్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంటుంది. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, పార్టీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్ అరుణ్ సింగ్ మంగళవారం అభిషేక్ కుమార్ అభ్యర్థిత్వాన్ని అధికారికంగా ప్రకటించారు. అభ్యర్థిత్వం తనకు గౌరవంతో పాటు గొప్ప బాధ్యత అని అభిషేక్ కుమార్ పేర్కొన్నారు.

## పంజాబ్ నాయకత్వ మార్పు లేదన్న భూపేష్ బఘేల్

**చండీగఢ్,జులై 8:** పంజాబ్ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి, కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి భూపేష్ బఘేల్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకత్వంలో ఎలాంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. అమరీందర్ సింగ్ రాజా వారింగ్ పంజాబ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కొనసాగుతారని వెల్లడించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడి మార్పుపై జరుగుతున్న ఊహాగానాలను ఖండించిన భూపేష్ బఘేల్, "కాంగ్రెస్ అధ్యక్షుడి నియామకం గుడ్డాగుడ్డి ఆటకాదు. పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయాన్ని మార్చే ప్రసక్తే లేదు" అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఇప్పటికే తన నిర్ణయాన్ని ప్రకటించిందని, రాజా వారింగ్ పంజాబ్ కాంగ్రెస్‌కు నాయకత్వం వహిస్తూనే ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## అమర్‌నాథ్ యాత్రకు భక్తుల వెల్లువ



**శ్రీనగర్,జులై 8:** జమ్మూకశ్మీర్‌లో కొనసాగుతున్న పవిత్ర అమర్‌నాథ్ యాత్రకు భక్తుల రద్దీ రోజురోజుకూ పెరుగుతోంది. యాత్ర ప్రారంభమైన తొలి ఐదు రోజుల్లోనే 1.13 లక్షల మందికి పైగా భక్తులు అమర్‌నాథ్ గుహలోని పవిత్ర హిమలింగాన్ని దర్శించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. బుధవారం ఉదయం మరో 9,837 మంది యాత్రికులతో కూడిన ఏడో విడత బృందం జమ్మూలోని భగవతి నగర్ యాత్రి నివాస్ నుంచి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య కశ్మీర్‌లోని అమర్‌నాథ్ యాత్ర బేస్ క్యాంపుల వైపు బయలుదేరింది.

## ఆర్టీసీ కార్మికుల ధర్నా



సూళ్లూరుపేట, జూలై 8 ప్రభాతవార్త : ఆర్టీసీ డిపోలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం నల్ల బ్యాడ్జీలతో డిపో గేట్ వద్దజేఏసీ ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ విద్యుత్ బస్సుల కొనుగోలు మెయింటెనెన్ విధులు నిర్వహణ ఆర్టీసీ ద్వారానే చేపట్టాలి, ప్రైవేట్ విద్యుత్ బస్సుల సాకుతో మూసివేసిన డిపోలు తెరిపించాలని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి అమలులో సిబ్బంది, మహిళా ప్రయాణికుల ఇబ్బందులు తొలగించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ సెక్రటరీ ఎం. శేఖర్, ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి, చైర్మన్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు గంగయ్యా, రాధయ్యా, సుబ్బయ్య, రమణయ్య, సురేష్, రమేష్, కాలేషా, ప్రసాద్, నాగరాజ, హాలీం, తుమ్మూరు రమణయ్య జయరాజు, చెన్నై శేఖర్, గ్యారేజ్ నాయకులు కళ్యాణ కృష్ణ సునీల్, రఫీ శశి, సుబ్రమణ్యం మాధవరావు, హరీష్, రామచంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ స్కూల్ పాఠశాలను తనిఖీ



వాకాడు, జూలై 8 ప్రభాతవార్త : తిరుపతి జిల్లాలోని వాకాడులో వున్న పిఎంశ్రీ ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ స్కూల్ పాఠశాలను సమగ్ర శిక్ష ఏఎంఓ వి. చంద్రశేఖర్‌నాయుడు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారని ప్రిన్సిపల్ ఎల్.కిషోర్ కుమార్ తెలిపారు. ఏఎంఓతో పాటుగా వాకాడు మండల విద్యాశాఖ అధికారులు విజయ కుమార్, నజీమాలిలు సందర్శించారు. అలాగే పాఠశాలలోని పీఎం శ్రీ క్రింద మంజూరైన కెమిస్ట్రీ ల్యాబ్ స్టెమ్ ల్యాబ్ పాల్ ల్యాబ్‌లను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులందరూ పీఎం శ్రీ క్రింద మాకు మంజూరైన ఈ ల్యాబ్స్ వలన మాకు చాలా ఉపయోగముందని తెలియజేశారు. విద్యార్థులకు కూడా ఒకేషనల్ ట్రేడ్‌లో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయని తెలియజేశారు.

## ఆదర్శ పాఠశాలను తనిఖీ



దొరవారిసత్రం, జూలై 8 ప్రభాతవార్త: మండలం మావళ్ళపాడులోని ఆదర్శ పాఠశాలలో పీఎం శ్రీ తనిఖీలో భాగంగా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పి. చంద్రశేఖర్ నాయుడు తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండల ఎంఈఓ కృష్ణయ్య కలిసి పాఠశాలను తనిఖీ చేశారు. పీఎం శ్రీ నిధులతో పాఠశాలలోని గ్రౌండ్ డెవలప్మెంట్, కిచెన్ గార్డెన్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్, వోకేషనల్ ల్యాబ్స్, అటల్ టింకరింగ్ ల్యాబ్స్, పాత ల్యాబ్స్, ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ, ఇంగ్లీష్, మాథ్స్ లాబ్స్, కంప్యూటర్ ల్యాబ్ తనిఖీ చేశారు. నిధులన్నీ సక్రమంగా ఉపయోగించి చేసిన పనులను, వాటి పురోగతిని అభినందించారు. పాఠశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాలను రికార్డు చేసి భద్రపరచాలని నిర్దేశించారు.

## ఘనంగా వైయస్‌జయంతి వేడుకలు



సూళ్లూరుపేట, జూలై 8 ప్రభాతవార్త: సూళ్లూరుపేటలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్ విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అల్లూరు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించి పేదల గుండెల్లో వైయస్ అమరజీవిగా మిగిలిపోయాడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వి.కృపాకర్‌రెడ్డి, జట్టి వేణు యాదవ్, మీజూరు రామకృష్ణారెడ్డి, స్వామిరెడ్డి, అయితా శ్రీధర్, అలవల సురేష్, చిలక యుగంధర్, తుపాకుల ప్రసాద్, పముజుల విజయలక్ష్మి, ముంగర అమరావతి తదితరులు పాల్గొన్నారు.

## పండుగల వైఎస్సార్ జయంతి వేడుకలు



చిట్టమూరు, జూలై 8 ప్రభాతవార్త: స్వర్గీయ వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆయా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. మండల వైసీపీ కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి తదితర నాయకులతో పాటు వందల మంది కార్యకర్తలు జయంతి వేడుకల్లో పాల్గొని మహనీయుని సేవలను స్మరించుకున్నారు. అరవపాలెం గ్రామంలోని వైయస్సార్ విగ్రహానికి నూతన రంగులతో పాటు కొత్త హంగులు ఏర్పరిచిన నాయకులు కరుణాకర్ రెడ్డి, పురంధర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, కస్తూర్‌రెడ్డి, హరినాథ్ రెడ్డిలతో పాటు శ్రీకాంత్, అంకయ్య తదితరులు ఘనంగా కేక్ కట్ చేసి వైయస్సార్ జయంతిని జరుపుకున్నారు.

## ఎమ్మెల్యే చొరవతో తాగునీటి సమస్యకు పరిష్కారం

**- 20 లక్షలతో పనులు ప్రారంభించాలని ఆదేశాలు**



చిట్టమూరు, జూలై 8 ప్రభాతవార్త: ఎన్నో సంవత్సరాలుగా చిట్టమూరు మండల పరిధిలోని దరఖాస్తు గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశం సునీల్ కుమార్ శ్రీకారం చుట్టారు. గత 50 సంవత్సరాలుగా చిన్న దరఖాస్తు, పెద్ద దరఖాస్తు గ్రామాలకు చెందిన ప్రజలు కేవలం అందుబాటులో ఉన్న బావి నీటిపైనే ఆధారపడి కిలో మీటర్ల మేర నడిచి వెళ్లి నీరు తెచ్చుకునేవారు. వేసవి కాలంలో బావి నీరు కూడా అడుగంటి ప్రజలకు తాగునీరు అందని దయనే పరిస్థితుల్లో ప్రజలు ఇబ్బంది పడేవారు. దీంతో యుద్ధ ప్రాతిపదికన 20 లక్షల రూపాయలు విడుదల చేసి ప్రజలు దాహార్తి తీర్చేందుకు అవసరమైన మంచినీటి బావి పైపులైన్ల పనులను ప్రారంభించాలని ఆయన స్థానిక నాయకులు రాజేష్ రెడ్డితో పాటు ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ అధికారులకు సూచించారు. బుధవారం తాగునీరు అవసరమైన మంచినీటి బావి తవ్వేందుకు దరఖాస్తు పెద్ద చెరువులో పరిశీలన చేసి గ్రామస్తుల ఆమోదంతో నిర్ణయించారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ ప్రజాసంక్షేమమే ధ్యేయంగా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన మంచినీరు అందించాలన్న ఎమ్మెల్యే సంకల్పానికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## భూముల రీ సర్వేపై రివ్యూ మీటింగ్



తడ,జూలై 8 ప్రభాతవార్త : తడ మండల తహసిల్దార్ రవికుమార్ వెండ్లూరుపాడు గ్రామంలో బుధవారం భూముల రీ సర్వే కార్యక్రమంలో భాగంగా రివ్యూ మీటింగ్ నిర్వహించారు. వెండ్లూరుపాడు గ్రామంలో భూముల రీసర్వే గ్రౌండ్ లెవెల్ సర్వే పూర్తి కావడంతో రైతులతో సమావేశమయ్యారు రైతులకు సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సర్వేలో రైతులను సమన్వయ పరుచుకుంటూ ఎక్కడ సమస్యలు తలెత్తకుండా గ్రౌండ్ లెవెల్ సర్వే పూర్తి చేసినందుకు వీఆర్వో చలపతి, సర్వేర్లు బాలాజీ రాము ఎమ్మార్వో అభినందించారు

## సబ్సిడీ విత్తనాలు పంపిణీ

వాకాడు, జూలై 8 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం చిన్న కారు సన్న కారు పేదలకు జనుము, జిలగలు, పిల్లి పెసర, సబ్సిడీ 50 శాతంకి ఇస్తున్నట్లు ఏవో దీప తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన వాకాడు ఒకటవ సచివాలయంలోని టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి చేతుల మీదుగా జీలగలు, జనుము బస్తాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకుడు విజయశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు, చిన్నకారు చిన్న కారు రైతులకు జనము జీలగలు పిల్లి పెసర 50 శాతానికె ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఎస్ఎంసిలో ఆదేశాల ప్రకారం న్యాయం చేస్తాం

వాకాడు, జూలై 8 ప్రభాతవార్త: వాకాడు మండలం నిడి గుర్తి పంచాయతీ పరిధిలోని వల్ల మేడు గ్రామంలో పాఠశాలలో పని చేస్తున్న ఆయ ధనమ్మ పనితీరు ఆరోపణలో ఉన్నాయని ఉపాధ్యాయుల, స్కూల్ విద్య కమిటీ సూచనల ఫిర్యాదు మేరకు బుధవారం ఎంపీడీవో సాయిప్రసాద్, ఎంఈఓ నసీం అలి ఎంక్వయిరీ కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీవో సాయి ప్రసాద్, ఎంఈఓ నసీం అలి వివరాలు మేరకు గతంలో పనిచేస్తున్న ఆయా ధనలక్ష్మి పనితీరు సక్రమంగా లేదని ఉపాధ్యాయులతో పాటు, స్కూల్ విద్యా కమిటీ చైర్మన్‌తో పాటు సభ్యులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆదేశాల మేరకు తీసివేయడం జరిగిందని కొత్తగా రౌతు లక్ష్మమ్మను స్కూలులో ఆయాగా పెట్టుకోవడం జరిగిందని ఆ క్రమంలోనే తీర్మానం చేయడం జరిగిందని ఎంక్వయిరీలో తెలిపారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ప్రకారం వివరాలు సేకరించడం జరిగిందని ఎంపీడీవో సాయిప్రసాద్, ఎంఈఓ నసీం అలీ తెలిపారు. దర్యాప్తు మధ్యలో స్కూల్ ఆవరణంలో టిడిపి నాయకులు ఇరువర్గాలు అంతరాయం చేయడంతో సర్దుబాటు చేసి బయటకు పంపడం జరిగిందన్నారు.

## నాయుడుపేటలో ఘనంగా వైయస్సార్ జయంతి



నాయుడుపేట, జూన్ 8 ప్రభాతవార్త : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు నాయుడుపేట పట్టణంలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక వైసీపీ నాయకులతో కలిసి పాత బస్టాండ్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసే ఘన నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి పంచిపెట్టి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర రెడ్డి తన జీవితాన్ని ప్రజా సేవకే అంకితం చేశారని కొనియాడారు. రైతుల సంక్షేమం కోసం ఉచిత విద్యుత్, జలయజ్ఞం వంటి చారిత్రాత్మక పథకాలను అమలు చేసి వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి పోశారని తెలియజేశారు. అదే ప్రజాసేవా మార్గంలో పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతూ సంక్షేమ పాలన అందించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తంబీరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి, స్టేట్ జాయింట్ సెక్రటరీ పాలూరు దశరథ రామిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, కార్యదర్శి మద్దాలి సోమశేఖర్ రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షుడు కలికి మాధవ రెడ్డి,మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసీపీ నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు కట్టా భవాని శంకర్ రెడ్డి, మాజీ నాయుడుపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మహిళా మహిళా విభాగం అధ్యక్షురాలు ఈదా రత్నశ్రీ, వైసీపీ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ షబ్బీర్,వైసీపీ మండల వైస్ ప్రెసిడెంట్ బైనా మల్లికార్జున్ రెడ్డి, వైసిపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు భావన్ అనుదీప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, పేట చంద్రారెడ్డి, నల్లూరు ప్రకాష్, గంధవల్లి సిద్దయ్య, మేనకూరు చంద్ర, మెస్ భాస్కర్ రెడ్డి, షేక్ రహమతుల్లా, పేర్నాటి రాహుల్, రమణయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీచే చిట్టమూరు పోలీస్ స్టేషన్ తనిఖీ

**- మెరుగైన సేవలు అందించాలని సూచన**



చిట్టమూరు, జూలై 8 ప్రభాతవార్త : చిట్టమూరు పోలీస్ స్టేషన్‌ను నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, కేసుల నమోదు పుస్తకాలు, పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించి ఎస్సై నాగరాజుకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో స్వాధీనం చేసుకున్న వాహనాలను పరిశీలించిన డీఎస్పీ, వాటి నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు. కేసులకు సంబంధించిన స్వాధీన వాహనాల వివరాలను న్యాయపరమైన ప్రక్రియలను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై నాగరాజు,తో సమావేశమైన డీఎస్పీ చెంచు బాబు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని, ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విధి నిర్వహణలో పోలీసులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా మెరుగైన సేవలే లక్ష్యంగా ముఖ్యంగా రాత్రి సమయాల్లో గస్తీ నిర్వహించి ఎలాంటి దొంగతనాలు, నేరాలకు తావు లేకుండా ఇసుక, మట్టి, గ్రావెల్ వంటి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వైఎస్ జయంతి



దొరవారిసత్రం, జూలై 8 ప్రభాతవార్త: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా దొరవారిసత్రం మండల పరిధిలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్సీపి పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ. మునస్వామి నాయుడు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి రైతు బంధువు అని అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకి అందించి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలబడిన వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాహుల్, రెడ్డి సురేష్ రెడ్డి, గోపిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు వైయస్సార్



పెళ్లకూరు, జూలై 8 ప్రభాతవార్త: ప్రజల హృదయాలను గెలిచిన నాయకుడు ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎన్డిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పరిష్కరించుకొని మండల కేంద్రమైన పెళ్ళకూరులోని వైయస్సార్ విగ్రహం వద్ద వైయస్సార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూటమి ప్రభుత్వ వినాశనం అప్పుడే మొదలైందని రాబోవు వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజశేఖర్‌రెడ్డి ఆశయాలను పథకాలను కొనసాగించి ప్రజల కోర్కెలను తీరుస్తుందని కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్సీపీ కార్యకర్తలు నాయకులుతో పాటు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని వైయస్సార్ జయంతి వేడుకలను జరుపుకున్నారు.

## వ్యవసాయ అనుబంధ రంగాలపై ఎల్ నినో ప్రభావం

**- ప్రచురణ విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**




తిరుపతి కలెక్టరేట్, జూలై 8 ప్రభాత వార్త : జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రతినిధులతో జిల్లాలో ఎఫ్.పి.ఓల పనితీరు, రైతులకు అందుతున్న సేవలు, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్, బ్రాండింగ్, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్-కృషి విజ్ఞాన కేంద్రం, తిరుపతి వారు ప్రచురించిన "వ్యవసాయ అనుబంధ రంగాలపై ఎల్ నినో ప్రభావం-రైతులకు సూచనలు" అనే ప్రచురణను విడుదల చేశారు.తరువాత జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ 'భారత వాతావరణ పరిశోధనా సంస్థ' విడుదల చేసిన ముందస్తు వాతావరణ సూచనల మేరకు ఈ సంవత్సరం 'ఎల్ నినో' ప్రభావం వలన ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండి, వర్షపాతం ముఖ్యంగా ఈ ఖరీఫ్ సీజనులో తక్కువగా నమోదు అయ్యే అవకాశం వుందని తెలిపారు. కనుక రైతులు నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, తక్కువ కాల పరిమితిగల రకాలు మాత్రమే ఎన్నుకోవాలని, రసాయినిక ఎరువుల వినియోగం తగ్గించాలని, పచ్చిరొట్ట పైర్లు, పి.ఎం.డి.ఎస్. విత్తనాలు విరివిగా వాడాలని సూచించారు. రాస్ -కృషి విజ్ఞాన కేంద్రం వారు ఈ ప్రచురణలో పొందుపరచిన విషయాలను రైతులు పాటించి ఎల్ నినో ప్రభావం వలన కలిగే నష్ట తీవ్రతను తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాస్-కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, హెడ్ డా.ఎస్.శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాద రావు, జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శైలజ, సహాయ వ్యవసాయ సంచాలకులు ధనంజయ రెడ్డి, రైతు ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరభద్రుని ఆలయంలో విశేష పూజలు

చిట్వేలి, జూలై 8, ప్రభాతవార్త స్థానిక పాత చిట్వేలిలో వెలసిన శ్రీ శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామీ ఆలయంలో బుధవారం హోమాలు,అష్ట మంగళ విశేష పూజలు ఘనంగా నిర్వహించారు.ఉదయం 9.30 నుంచి 12.30 గంటల వరకు గణపతి హోమం,మృత్యుంజయ హోమం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నధానం చేశారు. సాయంత్రం నుండి భగవతి హోమం,శత్రు సంహారహోమం నిర్వహించారు. కేరళకు చెందిన నారాయణ సంబోదరి పూజారులచే పూజలు, హోమాలు నిర్వహించారు.గురువారంతో పూజలు, హోమాలు ముగుస్తాయని, భక్తులందరు విచ్చేసి స్వామివారి దివ్య ఆశీస్సులు పొందగలరని కార్యనిర్వాహకులు కోరారు.

## ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

ఓబులవారిపల్లి, జూలై 8 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఓబులవారిపల్లి క్రాస్ రోడ్లు లో ఉన్న మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం వైసిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఆయన మృతి చెందినప్పటికీ మరణం లేని మహాన్యాతగా ప్రజలు ఆ మహానేతను ఎప్పుడూ స్మరించుకుంటూ ఉంటారని నాయకులు వైసిపి నాయకులు కార్యకర్తలు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నూక జైపాల్ రెడ్డి, నియోజకవర్గ నారాయణ రెడ్డి, గద్దె సిద్ధమ్మ, పోలి పాపిరెడ్డి, నాయకులు కుమార్ రెడ్డి, గౌరీ శంకర్ రాజు, రెడ్డయ్య శివారెడ్డి. మోలానా దుర్గాప్రసాద్, మారేజ్ కుమార్ ప్రతాప్, రామచంద్రారెడ్డి. సురేందర్ రాజు. వితర్ ప్రేమ్ కుమార్ పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ అధినేతను కలిసిన రాజేష్ రెడ్డి



చిట్టమూరు, జూలై ప్రభాతవార్త : పులివెందుల పార్టీ కార్యాలయంలో చిట్టమూరు మండల వైసిపి ప్రధాన కార్యదర్శి పేట రాజేష్‌రెడ్డి మంగళవారం వైసీపీ అధినేత వైఎస్ జగన్ కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజేష్ రెడ్డిను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని పలకరించిన అధినేత గూడూరు నియోజకవర్గ పార్టీ పటిష్టత తదితర అంశాలపై చర్చించారు. ఇదే సందర్భంలో చిట్టమూరు మండల వైసీపీ క్యాడర్, నాయకుల పనితీరు వంటి అంశాలపై మాట్లాడారు. రానున్న స్థానిక సమరంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీల ఆధ్వర్యంలో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతామని రాజేష్ రెడ్డి సందర్భంగా తెలియజేశారు.

## ప్రజల హృదయాల్లో చిరంజీవిగా...వైయస్: నేదురుమల్లి



వెంకటగిరి, జూలై 8 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి భౌతికంగా లేకపోయినా తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో చిరంజీవిగా ఉన్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని ఎన్‌జేఆర్ భవనంలో వైయస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజశేఖర్‌రెడ్డి సీఎంగా ఉండగా అనేక సంస్కరణలు అమలు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు కూడా అమలు చేశారని చెప్పారు. తండ్రికి తగ్గ తనయుడిగా జగన్మోహన్ రెడ్డి ఎదిగారని చెప్పారు. జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉండగా రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్లు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కళ్యాణి, పూజారి లక్ష్మి, సుబ్బారావు, శ్రీనివాసులురెడ్డి, గోపాల కృష్ణమూర్తి, నాయకులు సతీష్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ సేవలు మరువలేనివి : కార్తీక్ రెడ్డి



బాలాయపల్లి, జూలై 8 ప్రభాతవార్త: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు మరువలేమని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన బాలాయపల్లిలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు వెందోటి కార్తీక్ రెడ్డి, వైసిపి నేతలు వెంకటరమణ రెడ్డి, సర్వేపల్లి సురేష్, కాటూరు ప్రసాద్ రెడ్డి, సముద్రాల శంకరయ్య, నరేంద్ర, వెంకటేష్, వైసీపి అభిమానులు ఘన నివాళులు అర్పించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా వైయస్సార్ నిలిచారని కాటూరు ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఈ జయంతి కార్యక్రమంలో వైసిపి నేతలు గోపాల్ యాదవ్, రామ్మూర్తి, వేమూరు వెంకట రమణరెడ్డి, కాసారం శ్రీరాములు, హనుమంత్ రెడ్డి, సముద్రాల శంకరయ్య, గురుస్వామి నాయుడు, సర్వేపల్లి సురేష్, హసన్, వైసీపీ అభిమానులు పాల్గొన్నారు.

## సమన్వయంతో సర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి



వెంకటగిరి, జూలై 8 ప్రభాతవార్త: సమన్వయంతో సర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథం తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ సూచనలతో వెంకటగిరి టౌన్ యూనిట్ నెం. 52,18,24,25 వార్డులు నందు యూనిట్ స్థాయి సమావేశంను ఏఎంసీ చైర్మన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు అవ్వారు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బీరం రాజేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు మేరగ రామకృష్ణ, మోమిడి నరసింహులు, జల్దు అనిల్, కేశవ మరియు బూత్ కన్వీనర్లు, పిఎల్ఎలు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## యాప్ ద్వారా రైతులకు ఎరువులు ఏడిప



బాలాయపల్లి, జూలై 8 ప్రభాతవార్త: రైతులకు యాప్ ద్వారా యూరియాను సరఫరా చేస్తున్నట్లు ఏడిప అనసూయ తెలిపారు. మండలంలోని నిడిగల్లు సొసైటీలో రైతులకు పంటల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏకరాకు మూడు బస్తాలు మాత్రమే యూరియా ఇస్తామని తెలిపారు. రైతులు ఇష్టాను సారంగా యూరియాను వాడ రాదని సూచించారు. రైతులకు సొసైటీ ద్వారా విరివిగా రుణాలు ఇస్తున్నట్లు అధ్యక్షుడు ఆదిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఏవో విజయలక్ష్మి, టెక్నికల్ ఏవో ప్రవీణ, కెవికె శాస్త్రవేత్త ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీశాఖ అధికారులు దౌర్జన్యం చేస్తున్నారు



వెంకటగిరి, జూలై 8 ప్రభాతవార్త: పెట్లూరు పంచాయతీ పరిధి సీతారాం ఏచూరి నగర్ కాలనీలోకి ఫారెస్ట్ అధికారులు దౌర్జన్యంగా ప్రవేశించి గిరిజనులు దళితుల్ని సర్వే పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సిపిఎం నియోజకవర్గ కన్వీనర్ వడ్డీపల్లి చంగయ్య తెలిపారు. కాలనీవాసులు అడ్డుకోవడం పోలీసులు అటవీ శాఖ వారిని అడ్డుకున్నారు. ఆయన మాట్లాడుతూ వెంకటగిరి మండలం పెట్లూరు పంచాయతీ పరిధి లోని సర్వే నెం.12/1 హైకోర్టులో పెండింగ్‌లో ఉందని అన్నారు. హైకోర్టు 29.06.2026న మధ్యంతర ఉత్తర్వులను కొనసాగిస్తూ కేసును 12.08.2026కు వాయిదా వేసిందని అన్నారు. ఈ నేపథ్యంలో, సీతారాం ఏచూరి నగర్ కాలనీలోకి అటవీ శాఖ అధికారులు, ఇతర సిబ్బంది ముందస్తు నోటీసు ఇవ్వకుండా మా భూముల్లోకి ప్రవేశించి భూమి కొలతలు చేపట్టేందుకు ప్రయత్నించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణ, రాజయ్య, దొరబాబు, చేజర్ల రమణయ్య, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమాన్ని త్వరగాపూర్తి చేయాలి

వెంకటగిరి, జూలై 8 ప్రభాతవార్త: సర్ కార్యక్రమం త్వరగా పూర్తిచేయాలని వెంకటగిరి నియోజకవర్గ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి భరత నాయక్ తెలిపారు. వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో సర్ కార్యక్రమం పై ఆయన అధికారులు సూపర్వైజర్లతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో 2 లక్షల 45 వేల 78 మంది ఓటర్లు, 298 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. 1,70 వేల 190 మందికి పోరాల పంపిణీ చేసినట్లు చెప్పారు. 70 శాతం పంపిణీ జరిగిందని తెలిపారు. 76,1 మందిని అడ్రస్ లేని తదితర కారణాలతో అందుబాటులో లేరని తెలిపారు. ఈనెల 14వ తేదీ లోపల తీసుకున్న దరఖాస్తులను ఓటర్లు బిఎల్ఓ వరకు చేర్చాలని చెప్పారు. ఈనెల 11,12 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో తాసిల్దార్ పి శిరీష, మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్, మేనేజర్ సాంబశివయ్య తదితరులు పాల్గొన్నారు.

**క్లినిక్ అమ్మబడును**

కొత్త హాస్పిటల్ నిర్వహణకు అన్ని వసతులు (మూడు క్యాబిన్లు, ల్యాబ్ పరికరాలు, ఫార్మసీ) గల క్లినిక్ అందుబాటులో కలదు. చిరునామా : చిట్వేలిరోడ్డు, గర్ల్స్ హైస్కూల్ పక్కన, రైల్వే కోడూరు. సంప్రదించండి : 7702942006